05ATP26_05ATP26.qxd 26-07-2025 PM 10:52 Page 1



## ఘనంగా సత్యనారాయణస్వామి జయంతి వేడుకలు



సత్యనారాయణస్వామి వ్రతం చేయిస్తున్న అర్చకులు రామకృష్ణశర్మ, పాల్గొన్న దంపతులు

**తాడిపత్రిటౌన్, జూలై 26 ప్రభాతవార్త**

తాడిపత్రి పట్టణ సమీపంలోని పెన్నానది తీరాన వెలసిన లక్ష్మీసత్యనారాయణ స్వామి, ఉమాసహిత చంద్రమౌళీశ్వరస్వామి దేవస్థానంలో శనివారం సత్యనారాయణస్వామి జయంతి వేడుకలను ఆలయ ప్రధాన అర్చకులు రామకృష్ణశర్మ ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. ఇందులో భాగంగా లోక కళ్యాణార్థం అర్చకులు రామకృష్ణశర్మ హాజరైన 40 మంది దంపతుల చేత సామూహిక శ్రీసత్యనారాయణస్వామి వ్రతాన్ని భక్తిశ్రద్ధలతో చేయించారు. వ్రతాన్ని చేసిన వారికి, చూసిన వారికి కష్టాలు తీరి, సకల సంపదలు కలుగడంతో పాటు వ్యాధులు నయమవుతాయని పురాణాలు చెబుతున్నాయి. సత్యనారాయణస్వామి వ్రత విశిష్టత గురించి అర్చకులు పాల్గొన్న దంపతులకు కథల రూపంలో వివరించారు. ఉదయం గణపతిపూజ, లక్ష్మీసమేత సత్యనారాయణస్వామికి పంచామృతాభిషేకాలు, స్వామివారికి పంచ సూక్తములతో క్షీరాభిషేకం, అనంతరం స్వామివారికి తులసి దళాలతో సహస్రనామార్చన, లక్ష్మీ అమ్మవారికి గులాబి పుష్పాలతో సహస్రనామార్చన, శ్రీసాయి భక్త బృందం మహిళలచే శ్రీలలిత సహస్రనామ పారాయణము నిర్వహించారు. హాజరైన భక్తులకు తీర్థప్రసాదాలు పంపిణీతో పాటు అన్నదాన కార్యక్రమాన్ని నిర్వహించారు.

## దూదేకుల ఆర్థిక సంస్థ నెలకొల్పడం హర్షణీయం



సిఎం చిత్రపటానికి పాలాభిషేకం చేస్తున్న దృశ్యం

**తాడిపత్రిటౌన్, జూలై 26 ప్రభాతవార్త**

ఏపి నూర్‌భాషా, దూదేకుల ఆర్థిక సంస్థ నెలకొల్పడం హర్షణీయమని అనంతపురం జిల్లా దూదేకుల సేవా సంఘం మాజీ జిల్లా ఉపాధ్యక్షుడు కతాలప్ప పేర్కొన్నారు. ఏపి నూర్‌భాషా దూదేకుల ఆర్థిక సంస్థ నెలకొల్పిన సందర్భంగా మండలంలోని బ్రాహ్మణపల్లి గ్రామంలో దూదేకుల సేవా సంఘం మాజీ జిల్లా ఉపాధ్యక్షుడు కతాలప్ప ఆధ్వర్యంలో ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు చిత్రపటానికి పాలాభిషేకం చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సంక్షేమం, అభివృద్ధి రెండు కళ్ళు అనే విధంగా కూటమి ప్రభుత్వం ముందుకు సాగుతోందన్నారు. వెనుకబడిన తరగతుల సంక్షేమ శాఖ ఆధీనంలో వున్న ఏపి నూర్‌భాషా, దూదేకుల సంక్షేమం, అభివృద్ధి సంస్థ స్థానంలో కొత్తగా ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర నూర్‌భాషా దూదేకుల ఆర్థిక సంస్థను నెలకొల్పుతూ వెనుకబడిన తరగతుల సంక్షేమ శాఖ చేసిన ప్రతిపాదనను రాష్ట్ర మంత్రి మండలి ఆమోదం తెలిపినందుకు కృతజ్ఞతలు తెలిపారు.

## వైకాపా ఆధ్వర్యంలో రీ కాల్ మేనిఫెస్టో కార్యక్రమం



కార్యక్రమంలో పాల్గొన్న వైసిపి నాయకులు

**యాడికి, జూలై 26 ప్రభాతవార్త**

మండలంలోని నగరూరులో శనివారం మాజీ జెడ్‌పిటిసి, వైసిపి రాష్ట్ర జాయింట్ సెక్రెటరీ వెంకటరామిరెడ్డి ఆధ్వర్యంలో రీ కాల్ మేనిఫెస్టో కార్యక్రమం నిర్వహించారు. ఎన్నికల సందర్భంలో నారా చంద్రబాబునాయుడు ప్రజలకు ఇచ్చిన సూపర్ సిక్స్ పథకాలు వాటి అమలు తీరు గురించి ప్రజలకు అందుతున్నాయా అని అడిగి తెలుసుకున్నారు. ఈ కార్యక్రమంలో యాడికి మండల నాయకులు నగరూరు బ్రహ్మానందరెడ్డి, మండల ఉపాధ్యక్షుడు శివకేశవరెడ్డి, ఆదినారాయణరెడ్డి, రామంజినేయులురెడ్డి, కిట్టు, తదితరులు పాల్గొన్నారు.

## నక్షత్ర టిఫిన్ సెంటర్ ప్రారంభోత్సవంలో పాల్గొన్న కాకర్ల సరస్వతి



హోటల్ ప్రారంభోత్సవంలో పాల్గొన్న కాకర్ల సరస్వతి

**తాడిపత్రిటౌన్, జూలై 26 ప్రభాతవార్త**

తాడిపత్రి పట్టణంలోని నంద్యాల రోడ్డులో విహారి గ్రాండ్ రెస్టారెంట్ ప్రక్కన నూతనంగా ఏర్పాటు చేసిన నక్షత్ర టిఫిన్ సెంటర్ ప్రారంభోత్సవ కార్యక్రమంలో శనివారం హెచ్‌ఆర్‌ఏజె ఆంధ్రప్రదేశ్ మహిళా అధ్యక్షురాలు కాకర్ల సరస్వతి పాల్గొన్నారు. ఇందులో రాజస్థాన్ స్పెషల్ చాట్, ఆంధ్ర నేతి చిట్టి ఇడ్లీలు, 20 రకాల స్పెషల్ దోశ ఐటమ్స్‌తో పాటు పలు రకాల టిఫిన్లు అందుబాటులో వుండనున్నారు. ఈ సందర్భంగా కాకర్ల సరస్వతి మాట్లాడుతూ హోటల్‌కు వచ్చే వారికి మంచి రుచికరమైన నాణ్యతతో కూడిన టిఫిన్లు అందచేయాలని ఆమె నిర్వాహకులకు సూచించారు. ఈ కార్యక్రమంలో చింబిలి వివేక్‌చౌదరి, హనీఫ్, మనోజ్‌కుమార్, గయాజ్‌బాష తదితరులు పాల్గొన్నారు.

## విండ్ పవర్స్ మెటీరియల్ చోరీ కేసులో నిందితులు అరెస్ట్

- ఆటో, గ్యాస్ సిలిండర్, నగదు స్వాధీనం
- వివరాలు వెల్లడించిన సిఐ, ఎస్ఐ

**పుట్లూరు, జూలై 26 ప్రభాతవార్త**






నిందితులను చూపుతున్న పోలీసులు

మండలంలోని ఏ.కొండాపురం గ్రామ శివార్లలోని కొండపై బిహెచ్‌ఇఎల్ కంపెనీకి చెందిన విండ్ పవర్స్ మెటీరియల్ చోరీ కేసులో నిందితులను అరెస్ట్ చేసినట్లు సిఐ సత్యబాబు పేర్కొన్నారు. స్థానిక పోలీస్‌స్టేషన్‌లో శనివారం ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన వివరాలు వెల్లడించారు. ఈ సందర్భంగా సిఐ మాట్లాడుతూ గత నెల 7వతేదీన ఏ.కొండాపురం గ్రామ శివార్లలో కొండపై బిహెచ్‌ఇఎల్ కంపెనీకి చెందిన విండ్ పవర్స్ మెటీరియల్ చోరీ జరిగిన విషయమై కేసు నమోదు చేయడం జరిగిందన్నారు. జిల్లా ఎస్‌పి జగదీష్ ఆదేశాల మేరకు డిఎస్‌పి వెంకటేశ్వర్లు ఆధ్వర్యంలో నిందితులను పట్టుకునేందుకు కృషి చేశామన్నారు. శనివారం కొండపై అనుమానాస్పదంగా కొత్త వ్యక్తులు వున్నారన్న పక్కా సమాచారంతో తనతో పాటు ఎస్ఐ వెంకటనరసింహ సిబ్బందితో కలిసి అక్కడికి వెళ్లి చూడగానే అక్కడ ఆటో, గ్యాస్ కట్టర్ వుండడంతో వారిని విచారించడం జరిగిందన్నారు. దీంతో వారు విండ్ పవర్స్ మెటీరియల్ చోరీ చేసినట్లు నేరం ఒప్పుకున్నట్లు తెలిపారు. ఈ కేసుకు సంబంధించి నిందితులు వడ్డే చంద్రశేఖర్, మామిళ్లపల్లి శివయ్య, ఉప్పర అజయ్, ఉప్పర హరికృష్ణలను అరెస్ట్ చేసి వారి వద్ద నుండి 3,47,200 రూపాయల నగదు, ఆటో, గ్యాస్ కట్టర్ స్వాధీనం చేసుకున్నట్లు సిఐ సత్యబాబు తెలిపారు.

## సిబ్బంది సేవలకు సత్కారం



బదిలీపై వెళుతున్న సిబ్బందిని సత్కరిస్తున్న నూతన సిబ్బంది

**యాడికి(తాడిపత్రి), జూలై 26, ప్రభాతవార్త**

యాడికి మండలం సి. లక్షుంపల్లి సచివాలయంలో అయిదేళ్ల పాటు సేవలందించి బదిలీపై వెళుతున్న సిబ్బందిని గ్రామపెద్దలు, అధికారులు నూతన సిబ్బంది ఘనంగా సత్కరించారు. సచివాలయం పరిధిలో వైద్య సేవలు చేరువ చేయడంలోనూ, ఆరోగ్య కార్యక్రమాల పట్ల అవగాహన కల్పించడంలోనూ విశిష్ట సేవలందించిన సచివాలయ ఏఎన్ఎమ్ రంగమ్మ, ఉద్యాన పంటల సాగులో రైతులకు సేవలు అందించిన ఉద్యానవన సహాయకుడు సోమనాథ్, చట్టాలపై అవగాహన కల్పిస్తూ, మహిళా రక్షణ విషయాల్లో చేదోడుగా నిలుస్తూ వచ్చిన మహిళా పోలీసు దివ్యభారతి, ఇంజినీరింగ్ విభాగంలో గ్రామానికి అవసరమైన ప్రణాళికల రూపకల్పనలో సేవలందించిన అశోక్ సేవలను ప్రశంసిస్తూ గ్రామపెద్దలు, అధికారులు శాలువాలు, పూలమాలలతో ఘనంగా సత్కరించారు. ఏఎన్ఎమ్ రంగమ్మ సేవలను కొనియాడుతూ ప్రత్యేక జ్ఞాపికను అందజేశారు. ఈ కార్యక్రమంలో సచివాలయ స్థలదాత కడితం భాస్కరరెడ్డి, రాయలచెరువు పీహెచ్‌సీ హెల్త్ సూపర్‌వైజర్ షబ్బీర్ అహమ్మద్, పంచాయతీ కార్యదర్శి వెంకట రాజు, సిబ్బంది జమ్షీద్, రవీంద్రారెడ్డి, హెమిమా, అనిత, శివలక్ష్మి, బాలకుళ్లాయమ్మ తదితరులు పాల్గొన్నారు.

## వినాయక నిమజ్జనం రోజు మద్యం దుకాణాలు బంద్ చేయాలి

- జైశ్రీరామ్ భక్త మండలి నాయకుల డిమాండ్

**తాడిపత్రిటౌన్, జూలై 26 ప్రభాతవార్త**

రాబోయే వినాయకచవితి ఉత్సవాన్ని విజయవంతం చేసేందుకు జైశ్రీరామ్ భక్త మండలి ఆధ్వర్యంలో శనివారం పాత్రికేయుల సమావేశంలో నిర్వహించారు. ఈ సందర్భంగా జైశ్రీరామ్ భక్తమండలి అధ్యక్షుడు నిచ్చెనమెట్ల రాధాకృష్ణ మాట్లాడుతూ హిందువుల ఐక్యతను పెంపొందించేందుకు అత్యంత వైభవంగా నిర్వహించే వినాయకచవితి అబాసుపాలవుతోందని ఆవేదన వ్యక్తం చేశారు. నిమజ్జనం సందర్భంగా మద్యం మత్తులో అశ్లీల నృత్యాలు చేస్తూ సమాజానికి చెడు సంకేతాలు పంపిస్తున్నారని దీనిపై ప్రభుత్వం స్పందించి నిమజ్జనం రోజు మద్యం దుకాణాలను బంద్ చేపించాలని డిమాండ్ చేశారు. అలాగే గంధం పొడి విషయంలో కఠినంగా వ్యవహరించి జరగబోయే నిమజ్జనంలో గంధం పొడిని అనుమతించకుండా వాటిని విక్రయించే వారిపై చట్టపరమైన చర్యలు తీసుకోవాలన్నారు. వినాయక ఉత్సవ కమిటీ సభ్యులందరూ హిందువులందరిలో చైతన్యం కలిగించి భక్తిశ్రద్ధలతో పండుగను నిర్వహించేందుకు ప్రతి ఒక్కరు సహకరించాలని ఆయన కోరారు. ఈ కార్యక్రమంలో ప్రతాప్‌రెడ్డి, లక్ష్మీనారాయణ, నారాయణస్వామి, నరసింహారెడ్డి, నాగేశ్వర్‌రెడ్డి, వేణుగోపాల్, సత్యంరెడ్డి, తదితరులు పాల్గొన్నారు.

## ఆలూరుకోనలో శ్రావణమాసం పూజలు

**తాడిపత్రిరూరల్, జూలై 26 ప్రభాతవార్త**

శ్రావణమాసం పురస్కరించుకుని తాడిపత్రి మండలం ఆలూరుకోనలో శనివారం ప్రత్యేక పూజలు జరిగాయి. ఉదయం అర్చకులు సుబ్బారావు, రంగనాథశర్మ, ఇంద్రకుమార్‌శర్మలు శ్రీరంగనాథస్వామివారికి పంచామృతాభిషేకాలు నిర్వహించి శ్రీదేవి, భూదేవి సమేత శ్రీరంగనాథస్వామిని వివిధ రకాల పుష్పాలు, తులసి దళాలతో ప్రత్యేకంగా అలంకరించి అర్చనలు, ఆకుపూజలు, తదితర పూజా కార్యక్రమాలు నిర్వహించారు. అదేవిధంగా కోనలో వెలసిన శ్రీఆంజనేయస్వామి, శ్రీషిరిడిసాయిబాబా ఆలయాల్లో స్వామివారికి ప్రత్యేక పూజలు జరిపారు. పెద్దఎత్తున భక్తులు కోనకు తరలివచ్చి శ్రీదేవి, భూదేవి సమేతుడైన శ్రీరంగనాథస్వామిని దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించారు. పలువురు భక్తులు తలనీలాలు సమర్పించి అనంతరం జలపాతాల్లో స్నానాలు చేసి స్వామివారిని భక్తిశ్రద్ధలతో దర్శించుకుని తమ మొక్కులు చెల్లించుకున్నారు. అనంతరం భక్తులు నిత్య అన్నదాన సత్రంలో భోజనాలు చేశారు. ఈ కార్యక్రమంలో ఆలయ ఇఒ రామాంజనేయులు, సిబ్బంది కాశీ పాల్గొన్నారు.

## బాబువి అబద్దపు హామీలు

- మాజీ ఎమ్మెల్యే దుద్దుకుంట శ్రీధర్‌రెడ్డి



సమావేశంలో మాట్లాడుతున్న దుద్దుకుంట

**ఓబుళదేవరచెరువు, జూలై 26, ప్రభాతవార్త**

అబద్దపు హామీలతో ప్రజలను మభ్యపెట్టి చంద్రబాబు గద్దెనెక్కారని మాజీ ఎమ్మెల్యే దుద్దుకుంట శ్రీధర్‌రెడ్డి విమర్శలు చేశారు. శనివారం మండలంలోని డబురువారిపల్లిలో నిర్వహించిన బాబు ష్యూరిటీ–మోసం గ్యారంటీ కార్యక్రమంలో శ్రీధర్‌రెడ్డి పాల్గొనా న్నరు. ఈ సందర్భంగా దుద్దుకుంట మాట్లాడుతూ ఎన్నికల ముందు, మ్యానిఫెస్టోలో చంద్రబాబు అనేక హామీలు గుప్పించి ప్రజలను తప్పుదోవపట్టించారన్నారు. ఎన్డీయే పాలన యేడాది పూర్తిఅయినా ఇప్పటికీ సూపర్ సిక్స్ పథకాలు అమలు కాలేదన్నారు. కేవలం మోసపూరిత హామీలే తప్ప అమలు నోచుకోవన్నారు. అన్నదాత సుఖీభవ, మహిళలకు ఉచిత ఆర్టీసి బస్సు ప్రయాణం, నిరుదోగ భృతి, బీసిలకు రక్షణ చట్టం, బీసిలకు 50 సంవత్సరాలకు పింఛన్లు, 18-60 లోపు వయసు గల మహిళలకు నెలకు రూ 1500 పథకం ఇలా చాలా పథకాలు అమలు కాలేదన్నారు. ప్రభుత్వం అవలంబిస్తున్న తీరుతోపాటు, ప్రజా వ్యతిరేక విధానాలను ప్రజల్లోకి తీసుకువెళ్లాలని కార్యకర్తలకు సూచించారు. కార్యక్రమంలో కన్వీనర్ లక్ష్మీరెడ్డి, జడ్పీటిసి దామోదర్‌రెడ్డి, బీసి సెల్ రాష్ట్ర కార్యదర్శి మద్దే రాజునాయుడు, నాయకులు రామసుబ్బారెడ్డి, జగన్‌మోహన్‌చౌదరి, కుర్లి నర్సిరెడ్డి, యల్లేశ్వర్, రమేష్ నాయక్; మదన్‌మోహన్‌రెడ్డి, మధుసూదన్ నాయులు, రఘు, వెంకటరంగారెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## వడియ రాజుల సంక్షేమ సంఘం ఏర్పాటు



సమావేశంలో మాట్లాడుతున్న ఆంజనేయులు

**ఓబుళదేవరచెరువు, జూలై 26, ప్రభాతవార్త**

మండల కేంద్రంలోని పిఏసిఎస్ గౌడౌన్‌లో శనివారం ఓడీచెరువు మండల వడియ రాజుల సంక్షేమ సంఘాన్ని వడ్డెర సోదరులు ఏకగ్రీవంగా ఎంపిక చేసుకున్నారు. మండల అధ్యక్షుడిగా నాయనాకోట గ్రామానికి చెందిన ఇడగుట్ట ఆంజనేయులు, ప్రధాన కార్యదర్శిగా యు చంద్ర, ఉపాధ్యక్షులుగా దండగల చన్న కేశవులు, కోశాధికారిగా దండగల గంగులప్ప, కార్యనిర్వాహక కార్యదర్శులుగా జెరిపిటి గంగరాజు, మల్లెల విజయ్‌కుమార్, దేరంగుల చలపతి, కార్యదర్శులుగా మంకముతక ఆంజనేయులు, చల్లా వెంకటరమణ, చల్లా రామాంజినేయులు, దామోదర్, గౌరవ అధ్యక్షులుగా ఇడగుట్ట వీరాంజినేయులు, గౌరవ సలహాదారునిగా కుంచెపు శ్రీనివాసులుతో పాటు ఇతర కార్యవర్గాన్ని ఎంపిక చేసుకున్నారు. అనంతరం అధ్యక్షుడు ఆంజనేయులు మాట్లాడుతూ వడ్డెర్ల సమస్యల పరిష్కారానికి ఈ కమిటీ పనిచేస్తుందన్నారు. అత్యధిక జనాభా కల్గి ఉండి వడ్డెర జాతి అన్ని రంగాల్లో వెనుకబడి ఉందన్నారు. సమాజంలో జరుగుతున్న మార్పులకు అనుగునంగా వడ్డెర్లు పరిణతి చెందాలన్నారు. వడ్డెర కులస్తులకు అన్ని విధాలా అండగా ఉంటామన్నారు. ముందుగా దిగువపల్లి గ్రామానికి చెందిన జెరిపిటి ప్రసాద్ మృతికి నివాళులు అర్పించి,ప్రసాద్ కుటుంబానికి అండగా నిలవాలని వారు పిలుపునిచ్చారు. దాతలు స్పందించి తోచిన మేర ఆర్థిక చేయాలని కోరారు. 9908394033 నంబర్‌కు ఫోన్ పే చేయాలని అభ్యర్థించారు. ఈ సమావేశంలో ఎంపిటీసి శ్రీనివాసులు, అన్నదాత రాజు, కుంచపు ఆంజనేయులుతో పాటు వడ్డెర కులస్తులు పాల్గొన్నారు.

## టిడిపి కార్యకర్త జెరిపిటి ప్రసాద్ మృతి

- నివాళులు అర్పించిన మాజీ మంత్రి పల్లె రఘునాథరెడ్డి



జెరిపిటి ప్రసాద్ (ఫైల్ ఫోటో), నివాళులు అర్పిస్తున్న మాజీ మంత్రి పల్లె

**ఓబుళదేవరచెరువు, జూలై 26, ప్రభాతవార్త**

మండలంలోని దిగువపల్లి గ్రామానికి చెందిన తెలుగుదేశం పార్టీ కార్యకర్త జెరిపిటి ప్రసాద్(45) అనారోగ్యంతో మృతి చెందాడు. నాయకుల ద్వారా మృతి చెందిన విషయాన్ని తెలుసుకున్న మాజీ మంత్రి పల్లె రఘునాథరెడ్డి శనివారం మృతుని స్వగ్రామం దిగువపల్లికి చేరుకుని మృత దేహంపై పూలమాలలు వేసి ఘన నివాళులు అర్పించారు. శోకసంద్రంలో ఉన్న కుటుంబాన్ని పరామర్శించి ఓదార్చారు. అనంతరం మాజీ మంత్రి పల్లె రఘునాథరెడ్డి మాట్లాడుతూ.... జెరిపిటి ప్రసాద్ మృతి చెందడం బాధాకరం అన్నారు. ఆ కుటుంబానికి అన్ని విధాలుగా అండగా ఉంటానని భరోసా ఇచ్చారు. కొంత మేరకు ఆర్థిక సాయం చేశారు. పల్లె వెంట కన్వీనర్ జయచంద్ర, జడ్పీటిసి మాజీ సభ్యుడు పిట్టా ఓబుళరెడ్డి, సింగిల్ విండో అధ్యక్షులు తుమ్మల మహబూబ్ బాష, శివారెడ్డి నాయకులు జాకీర్ అహ్మద్, నిజాం, షాను, గంటా శ్రీనివాసులు, వెంకటరంగారెడ్డి, లక్ష్మీనారాయణరెడ్డి, చంద్రశేఖర్‌రెడ్డి, గంగిరెడ్డి, జయచంద్రారెడ్డి, ఇర్షాద్, గంటా శ్రీనివాసులుతో పాటు నాయకులు, కార్యకర్తలు ఉన్నారు.

## పలు దేవాలయాల్లో శ్రావణమాసం పూజలు



అభయాంజనేయస్వామి ఆలయంలో పూజలు నిర్వహిస్తున్న దృశ్యం

**అమడగూరు, జూలై 26 ప్రభాతవార్త**

మండలంలోని ఏ కొత్తపల్లి బొబ్బిలికోట గ్రామంలో వెలసిన శ్రీకోదండరామసీతా లక్ష్మణ అభయ ఆంజనేయస్వామి ఆలయాలు, అమడుగూరు శ్రీచౌడేశ్వరిదేవి ఆలయం, శ్రీషిరిడిసాయిబాబా ఆలయం, మహమ్మదాబాద్ పిచిలికొండ శ్రీవీరాంజనేయస్వామి ఆలయం, జెకెపల్లి శ్రీషిరిడిసాయిబాబా ఆలయాల్లో శనివారం ప్రత్యేక పూజలు నిర్వహించారు. శ్రావణమాసం తొలి శనివారం పురస్కరించుకుని భక్తులు అధిక సంఖ్యలో ఆయా ఆలయాలకు తరలివచ్చి స్వామివారిని దర్శించుకుని తమ మొక్కులు చెల్లించుకున్నారు. ఆమడగూరు శ్రీపంచముఖ ఆంజనేయస్వామి ఆలయంలోని స్వామివారికి అర్చకులు నూతన వస్త్రాలు ధరించి వివిధ రకాల పుష్పాలతో ప్రత్యేకంగా అలంకరించి పూజలు నిర్వహించారు. విచ్చేసిన భక్తులకు అర్చకులు పంచామృతం, ప్రసాదాలు పంచి పెట్టారు.

## రైతులకు పంట సాగు లేకుండా చేయడం మానవ హక్కుల ఉల్లంఘన

- జాతీయ మానవ హక్కుల కమిషన్ సభ్యులు విజయభారతి సయాని



గ్రామసభలు మాట్లాడుతున్న జాతీయ మానవ హక్కుల కమిషన్ సభ్యులు

**కదిరి, జూలై 26 ప్రభాతవార్త**

రైతులకు ప్రయోజనం కలిగే రంగనాయకుని చెరువు ఆయకట్టు సాగు లేకుండా చేయడం మానవ హక్కుల ఉల్లంఘన కిందికి వస్తుందని జాతీయ మానవ హక్కుల కమిషన్ సభ్యులు విజయభారతి సయాని పేర్కొన్నారు. శనివారం కది రూరల్ మండలంలోని పట్నం గ్రామంలోని రంగనాయకుని చెరువు ప్రాంత పరిసరాల్లో ఆయకట్టు సాగుపై ఆమె సందర్శించారు. అనంతరం రంగనాయకుని స్వామిని దర్శించుకున్నారు. అనంతరం ఏర్పాటు చేసిన గ్రామసభలో కమిషన్ సభ్యులు మాట్లాడుతూ..రంగనాయకుని చెరువు పై ఉమ్మడి ఆస్తిని పంచాయతీకి అప్పగించాలని కొందరు లేదు మత్స్య కార సొసైటీకి సంబంధం అని మరి కొంతమంది వివాద సమస్యలతో అయకట్టు రైతులు నష్టపోతున్నారని తమకు ఫిర్యాదు రావడంతో క్షేత్రస్థాయిలో చెరువును సందర్శించారు. 2008లో ఆయకట్ట రైతులకు తెలియకుండా ఏకపక్షంగా మత్స్య కార సొసైటీకి అప్పగించడంతో సాగుకు అంతరాయం కలుగుతుందని వీటివలన రైతులు తీవ్రంగా నష్టపోతున్నారని సాగు రైతులు ఆమె దృష్టికి తీసుకెళ్లారు. కమిషన్ నెంబర్ మాట్లాడుతూ.. కొంతమంది స్వార్థ ప్రయోజనాల కోసం ఆయకట్టు సాగు చేయకపోవడంతో కోట్లాది రూపాయల రైతులకు రావలసిన రాబడి తగ్గిపోవడంతో ఆర్థికంగా రైతులు దెబ్బతిన్నట్లు అర్థమవుతుందన్నారు. తన విచారణలో సొసైటీ నిర్వహణ సైతం నిబంధనల ప్రకారం జరగలేదనిఎ ొస్తోందన్నారు. చెరువును గ్రామపంచాయతీ ఆధీనంలోకి తీసుకోవాలని ఎంతమంది మద్దతు పలుకుతారు అనగా 90 శాతం మంది మద్దతు పలికారు. ఇరు వర్గాలు నష్టపోకుండా అందరికీ ప్రయోజనం కలిగే విధంగా అధికారులు యోగ్యమైన నిర్ణయం అధికారులు తీసుకుంటారని ఆమె పేర్కొన్నారు. ఆర్డీవో వివి శర్మ మాట్లాడుతూ గ్రామం ఉమ్మడి కుటుంబం లాంటిదని పెద్దల సమక్షంలో నిర్ణయాలు తీసుకోవడంతో భావితరాలుగా ఉపయోగపడతాయని చెప్పారు. చెరువు కింద ఆయకట్టు సాగు చేసేవారు, చేపలు పట్టేవారు ఇరువురు రైతులేనని ఎవరు నష్టపోకుండా నిర్ణయం తీసుకుంటామని చెప్పారు. ఈ సమావేశంలో ఆర్డీవో వివి శర్మ, మత్స్య శాఖ ఏడి రామచంద్రారెడ్డి, ఇరిగేషన్ డిఈ వేణు గోపాల్, ఎంపీడీవో పోలప్ప, తహశీల్దార్ మురళీకృష్ణ, ఆర్‌డబ్ల్యూఎస్, ఇరిగేషన్ ఇంజనీర్ మహేష్, వివిధ శాఖల అధికారులు, గ్రామస్తులు పాల్గొన్నారు.

## బీసీ హాస్టల్ తనిఖీ చేసిన తహశీల్దార్



బిసి హాస్టల్‌లోతనిఖీ చేస్తున్న తహశీల్దారు దేవేందర్‌నాయక్

**నంబులపూలకుంట, జులై 26 ప్రభాతవార్త**

మండల పరిధి తిమ్మమ్మ మర్రిమాను ఉండే బీసీ హాస్టల్ తహశీల్దార్ దేవేందర్ నాయక్ తనిఖీ చేశారు. హాస్టల్‌లో నిల్వ ఉండే నిత్యవసర సరుకులు, విద్యార్థుల హాజరు పట్టిక, హాస్టల్ చుట్టూ పరిసర పరిశుభ్రత, పరిశీలించారు. అలాగే హాస్టల్లో కిటికీలు లేకపోవడంతో పెద్దన్న అడిగి తెలుసుకోవడం జరిగింది. ఇప్పుడున్న సీజన్ కొండ ప్రాంతాల నుంచి ఈదురుగాలులతో విద్యార్థులకు అసౌకర్యంగా ఉంటుంది, కావున ప్రత్యామ్నాయ మార్గం ద్వారా అయినా కిటికీలు ఏర్పాటు చేయాలని తెలిపారు. అలాగే విద్యార్థులకి విద్య విషయంలో ప్రత్యేకంగా శ్రద్ధ చూపాలని హాస్టల్ వార్డెన్‌కు సూచించారు.

## సబ్సిడీ పథకాలను వినియోగించుకోండి



పండ్ల తోటల్లో పై రైతులకు అవగాహన కల్పిస్తున్న హెచ్ ఓ లావణ్య .

**నల్లచెరువు జులై 26: ప్రభాతవార్త**

రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా ప్రవేశపెట్టిన ఉద్యాన శాఖ పథకాల్లో భాగంగా పండ్ల తోటలు. ప్యాక్ కేస్ హోమ్. ఫారం ఫాండ్. రక్షిత వ్యవసాయం వంటి పథకాలను రైతన్నలు వినియోగించుకోవాలని హెచ్ ఓ లావణ్య తెలిపారు. మండల కేంద్రంలోని శనివారం రైతు సేవ కేంద్రం యందు నల్లచెరువు. తనకల్లు. ఓడి చెరువు. అమడగూరు. ఉద్యాన శాఖ సహాయకులందరితో సమావేశం నిర్వహించి ప్రభుత్వ రాయితీ పథకాల గురించి వివరించారు. ప్రజలకు అందుబాటులో ఉంటూ ప్రభుత్వ పథకాలను ప్రజల్లోకి తీసుకువెళ్లి వారికి అవగాహన కల్పించాలని హెచ్ ఓ లావణ్య. తెలిపారు. ఎటువంటి సమస్యలు ఉన్న తమ దృష్టికి తేవాలని రైతు సేవ కేంద్రాల్లో సిబ్బంది అందు బాటులో ఉంటారన్నారు. కార్యక్రమంలో ఉద్యాన శాఖ సిబ్బంది పాల్గొన్నారు.

## పాలపాటిదిన్ని ఆంజనేయస్వామికి ప్రత్యేక పూజలు



ఆంజనేయ స్వామికి ప్రత్యేక పూజలు నిర్వహిస్తున్న

**నల్లచెరువు జూలై :26 ప్రభాతవార్త**

మండల పరిధిలోని ప్రసిద్ధిగాంచిన శ్రీ పాలపాటి దిన్నె ఆంజనేయస్వామి దేవస్థానం నందు ఆలయ ఈవో మురళీకృష్ణ దేవాదాయ ధర్మదాయ శాఖ ఆధ్వర్యంలో ఆలయ అర్చకుల చే ప్రత్యేక పూజలు నిర్వహించారు ప్రధాన అర్చకులు ఆంజనేయులు దాస్ ధనుంజయ దాస్ ఆధ్వర్యంలో ఉదయం స్వామివారికి మంగళ స్నానాలు గంధం కుంకుమ తేనే నేయాభిషేకాలు పాలాభిషేకాలు. తమలపాకులతో ఆకు పూజలు వివిధ ప్రత్యేక అర్చనలు నిర్వహించి. ప్రత్యేక పుష్పాలు అలంకరించి. ఉదయం 6. గంటలకి భక్తులకు దర్శనమిచ్చారు. స్వామివారి దర్శించుకుందేందుకు వేకువజామునే తరలివచ్చి భక్తులు క్యూలైన్లలో వేచి స్వామివారిని దర్శన భాగ్యం కలగజేసుకుని తీర్థప్రసాదాలు సేవించారు. వచ్చిన భక్తులకు అన్నదాన కార్యక్రమాలు నిర్వహించారు. స్వామివారికి భజన కార్యక్రమాలు కోలాటాలు మధ్యాహ్నం మూడు గంటలకు స్వామివారి ఉత్సవ విగ్రహాన్ని ఊరేగించారు భక్తులు కనువిందుగా చూసి. ముక్కులు తీర్చుకున్నారు.



భక్తులకు స్వామివారి లడ్డు ప్రసాదాలు

## చల్లంగ చూడమ్మ యల్లమ్మ తల్లి

- వైభవంగా రేణుకా యల్లమ్మ ఆలయ ప్రారంభోత్సవ వేడుకలు
- గ్రామోత్సవంలో పెద్ద ఎత్తున పాల్గొన్న గ్రామస్థులు

**రామరాజుపల్లి(యాడికి), జులై 26, ప్రభాతవార్త**

యాడికి మండలం రామరాజుపల్లి లో రేణుకా యల్లమ్మ తల్లి ఆలయ ప్రారంభోత్సవం,విగ్రహ ప్రతిష్ఠ మహోత్సవాలు రెండు రోజుల నుంచి వైభవంగా జరుగుతున్నాయి. శనివారం అమ్మవారి మూల విరాట్‌ను గ్రామ వీధుల్లో ఘనంగా ఊరేగించారు. ఈ గ్రామోత్సవంలో గ్రామస్థులందరూ ఐకమత్యంగా పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

గ్రామస్థుల్లో జీవనాధారం కోసం, వివాహ రీత్యా వెళ్లి ఎక్కడెక్కడో స్థిరపడిన వారంతా ఎన్నో రోజులకు ఒక్కటిగా కలిసి వచ్చి గ్రామోత్సవం నిర్వహించడం విశిష్టతను సంతరించుకుంది. భక్తుల విరాళాలతో ఆధ్యాత్మికత ఉట్టిపడేలా నిర్మించిన దేవాలయం, ప్రత్యేక పూజా కార్యక్రమాలు, అమ్మవారి విగ్రహ ప్రతిష్ఠ వంటి కార్యక్రమాలతోనూ, తరలి వచ్చిన బంధుజనంతోనూ గ్రామంలో పండగ వాతావరణం నెలకొంది.



ఆధ్యాత్మికత ఉట్టిపడేలా ఊరేగుతున్న యల్లమ్మ తల్లి



కలశాలతో అమ్మవారిని గ్రామోత్సవానికి ఆహ్వానిస్తున్న భక్తులు

పూనకం వచ్చిన మహిళలుఅమ్మవారి వాహనం కదం తొక్కుతూ, కళా బృందంచే నాట్య ప్రదర్శనగావిస్తూ, కలశాలు పట్టిన మహిళా భక్తులు ఊరేగింపు ముంగిట నడుస్తుండగా గ్రామోత్సవం ముందుకు సాగింది. ఆదివారం తెల్లవారుజామున జరగనున్న విగ్రహ ప్రతిష్ఠతో ఉత్సవాలు ముగియనున్నాయి.

# పేదరికంలేని సమాజ స్థాపనే ప్రభుత్వ ధ్యేయం

**-ఇంద్రావతి గ్రామంలో పీ4 బంగారు కుటుంబాల సమీక్ష**

ఉరవకొండ, జూలై 26 ప్రభాతవార్త



ఇంద్రావతి గ్రామంలో జరిగిన పీ4 బంగారు కుటుంబాల సమీక్ష కార్యక్రమం

పేదరికంలేని సమా జాన్ని నిర్మించాలన్నదే రాష్ట్ర ప్రభుత్వ ధ్యేయ మని డిప్యూటీ ఎంపీ డీవో పి.సతీష్‌కుమార్ అన్నారు. మండల పరిధిలోని ఇంద్రావతి గ్రామంలోని సచివా లయంలో శనివారం ప్రభుత్వ ప్రైవేటు ప్రజా భాగస్వామ్యంతో గుర్తించిన పీ4 బంగారు కుటుంబా ల సమీక్షకు గ్రామసభ నిర్వహించారు. ఈ సందర్భంగా డిప్యూటీ ఎంపీడీవో పి.సతీష్‌కుమార్ మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం స్వర్ణాంధ్ర విజన్ 2027లో భాగంగా 2029 నాటికి ఇదివరకే గుర్తించబడిన బంగారు కుటుంబాలన్నిం టినీ పేదరికం నుండి నిర్మాణాత్మకమైన, విస్తరింపచేయదగు నమూనా ద్వారా అభివృద్ధి చేయడానికి నిర్ణయించిందన్నారు. బంగారు కుటుంబాలను సమీక్షించి నిబంధనల మేరకు అర్హత కల్గిన కుటుంబాలను గుర్తించడానికి చర్యలు తీసుకొంటున్నామన్నారు. ఈ సందర్భంగా బంగారు కుటుంబాల జాబితాపై సామాజిక తనిఖీ నిర్వహించారు. నిబంధనలకు అనుసరించి ఇదివరకు గుర్తించిన బంగారు కుటుంబాల్లో మార్పులు, చేర్పులు చేపట్టారు. ఈ కార్యక్రమంలో పంచాయతీ కార్యదర్శి యుగంధర్, వీఆర్‌వో అరుణ, మాజీ యర్రగుంట్ల వెంకటేష్, టీడీపీ నాయకులు సుధాకర్, వడ్డే గోవిందు, రామాంజినేయులు, తలారి విజయ్, రామాంజినేయులు, ఎర్రిస్వామి, రామాంజినేయులు తదితరులు, ఫీల్డ్ అసిస్టెంట్ రామకృష్ణ పాల్గొన్నారు.

# సీసీఆర్‌సీ కార్డులున్న రైతులందరికీ అన్నదాత సుఖీభవ సాయం అందించాలి

**-ఆంధ్రప్రదేశ్ కౌలు రైతు సంఘం జిల్లా అధ్యక్షులు ఎ.రంగారెడ్డి**

ఉరవకొండ, జూలై 26 ప్రభాతవార్త



కోనాపురం గ్రామంలో జరిగిన సమావేశం దృశ్యం

పెన్నహోబిళంలోని లక్ష్మీనరసింహస్వామి దేవాలయ భూముల ను సాగు చేస్తున్న సీసీఆర్‌సీ కార్డులున్న కౌలు రైతులందరికీ రాష్ట్ర ప్రభుత్వం అన్నదాత సుఖీభవ కింద ఏడాదికి 20వేల రూపాయలు సాయం అందించాలని ఆంధ్రప్రదేశ్ కౌలు రైతు సంఘం జిల్లా అధ్యక్షులు ఎ.రంగారెడ్డి డిమాండ్ చేశారు. మండల పరిధిలోని కోనాపురం గ్రామంలోని మారెమ్మ గుడి ఆవరణంలో కౌలు రైతు సంఘం సమావేశాన్ని సంఘం నియోజకవర్గ ప్రధాన కార్యదర్శి పెద్దముష్టూరు వెంకటేష్ అధ్యక్షతన నిర్వహించారు. ఈ సందర్భంగా ఎ.రంగారెడ్డి మాట్లాడుతూ కౌలు రైతులకు బ్యాంకుల నుండి పంట రుణాలతోపాటు ఎరువులు, పురుగుల మందులు, విత్తనాలను రాయితీతో అందించాలన్నారు. కౌలు రైతులు సాగు చేస్తున్న పంటలకు ఈ-క్రాప్ బుకింగ్ చేయాలన్నారు. పెన్నహోబిళం లక్ష్మీనరసింహస్వామి దేవస్థానం భూములు సాగు చేస్తున్న కౌలు రైతుల వివరాలు అండంగల్‌లో రాస్త, గుట్ట, వంకలు చూపిస్తున్నాయని భూములను ప్రభుత్వమే సర్వేచేసి రికార్డులను సరి చేయాలన్నారు. సీసీఆర్‌సీ కార్డులు లేని కౌలు రైతులందరికీ కార్డులు ఇవ్వాలని డిమాండ్ చేశారు. ఈ సమావేశంలో సంఘం మండల నాయకులు సుంకన్న, తిమ్మప్ప తదితరులు పాల్గొన్నారు.

**కౌలు రైతు సంఘం నూతన కమిటీ ఎన్నిక:** కౌలు రైతు సంఘం కోనాపురం గ్రామకమిటీను ఎన్నుకున్నారు. కమిటీ అధ్యక్షులుగా బ్రహ్మయ్య, కార్యదర్శిగా సురేష్, సహాయకార్యదర్శిగా ఉమాపతి,కోశాధికారులగా నారాయణ, హనుమంతు, కమిటీసభ్యులుగా రాము,జమ్మన్న,మజ్జిగ వన్నూరుస్వామి,కృష్ణమూర్తి,హనుమంతు, శ్రీరామ్, ధనుంజయలను ఎన్నుకున్నారు.

# ఎమ్మెల్యేను కలిసిన ఎంజేపి బాలికల గురుకుల పాఠశాల ప్రిన్సిపాల్

రామగిరి, జులై 26 ప్రభాతవార్త



ఎమ్మెల్యేను కలిసి పుష్పగుచ్చాలు అందజేస్తున్న

రాప్తాడు నియోజకవర్గం, రామగిరి మండలం, నసనకోట సమీపంలోని ఎంజేపీ బాలికల గురుకుల పాఠశాల ప్రిన్సిపాల్ అమీనా బేగం డిప్యుటేషన్‌పై అన్నమయ్య జిల్లా, పీలేరు ఎంజేపీ బాలికల గురుకుల పాఠశాలకు బదిలీకాగా వెంకటా పురం క్యాంప్ కార్యాలయంలో గౌరవ పూర్వకంగా కలవడం జరిగింది. అనంతరం నసనకోట ఎంజేపీ బాలికల గురుకుల పాఠశాల ఎఫ్ఏసి ప్రిన్సిపాల్‌గా నియమింపబడిన ప్రమీల వెంకటాపురం క్యాంప్ కార్యాలయంలో గౌరవ పూర్వకంగా కలవడం జరిగింది.

# 17వ వార్షికోత్సవం సందర్భంగా 2024-25 వార్షిక సేవలపై సమీక్ష

రామగిరి, జులై 26 ప్రభాతవార్త

టింబక్టు కలెక్టివ్ సహకారం తో రామగిరి మహిళాశక్తి కార్యా లయంలో ప్రతిభా వికలాంగుల సొసైటీ 17వ వార్షిక మహాసభ నిర్వహించగా దీనికి ఐదు మండలాల, రామగిరి చెన్నేకొత్త పల్లి,రొద్దం,పెనుగొండ, సోమందేపల్లి మండలాల నుంచి 400 మంది వికలాంగుల సభ్యులు హాజరయ్యారు. ఈ సమావేశానికి టింబక్టు కలెక్టివ్ సహాయ వ్యవస్థాపకులు మేరీ వట్టమట్టం బబ్లు గంగూలీ, అలాగే ప్రతిభ సొసైటీ డైరెక్టర్ రమేష్ కుమార్, వికలాంగు సంక్షేమ శాఖ ఎడి అర్చన ప్రతిభ డైరెక్టర్స్, ప్రతిభ సొసైటీ అధ్యక్షులు కే.నాగరాజు, ఉపాధ్యక్షులు అయిన పెద్దక్క, సిబ్బంది పాల్గొన్నారు. ఈ సమావేశంలో 2024-25 మార్చి నాటికి చేసిన కార్యక్రమాల నివేదికను అలాగే లెక్కచారాల నివేదికను ఆమోదం, లబ్ధిదారుల ప్రసంగాలు అర్హులైన వికలాంగులకు 5 ట్రైసైకిల్లు, 1 హ్యాండ్ స్టిక్, 5 వీల్ చైర్స్ మేరీ వట్టమట్టం, బబ్లు గంగోలి డిఎ అర్చన చేతుల మీదుగా పంపిణీ చేశారు. అలాగే 7 మంది విద్యార్థులకు 82,000 ఫెలోషిప్ మేరీ బబ్లు చేతుల మీదుగా చెక్కు పంపిణీ చేశారు. సాంస్క ృతిక కార్యక్రమాలలో భాగంగా కోలాటం డాన్స్ పాటలుతో ఈ సమావేశాన్ని ముగించారు. ఇందులో మిగతా ప్రోగ్రాం మేనేజర్ జయశ్రీ, కోఆర్డినేట్ గణేష్, సీఈఓ నరసింహులు, సిబ్బంది ప్రతిభ డైరెక్టర్స్ పాల్గొనడం జరిగింది. వికలాంగుల సంక్షేమం గురించి డిఎ అర్చన మాట్లాడుతూ.. ప్రభుత్వమే కాకుండా స్వచ్ఛంద సంస్థ వికలాంగుల కోసం పనిచేయడం చాలా బాగుంది ప్రభుత్వం తరఫున ఎటువంటి సహాయ సహకారాలు కావాలన్నా అందిస్తామని డిఎ అర్చన తెలియజేశారు.



మాట్లాడుతున్న మేరీ వట్టమట్టం బబ్లు గంగూలి

# వైభవోపేతంగా పెద్దమ్మతల్లి, సంజీవరాయస్వామి విగ్రహ ప్రతిష్ట

బత్తలపల్లి, జూలై 26 ప్రభాతవార్త





ప్రతిష్టించిన పెద్దమ్మ తల్లి , సంజీవరాయస్వామి

మండలంలోని గంటాపురం ఎస్సీ కాలనీలో తప్పెట అలివేలమ్మ. పెద్దన్న కుమారులు నరసింహులు, మంజునాథ్ లు తమ సొంత ఖర్చులతో సుమారు రూ.15 లక్షలు వెచ్చించి శనివారం పెద్దమ్మ తల్లి, సంజీవరాయస్వామి విగ్రహ ప్రతిష్టను వైభవోపేతంగా నిర్వహించారు. వేదపండితులు చంద్రశేఖరశర్మ. ఆధ్వర్యంలో వారి శిష్య బృందం విగ్రహ ప్రతిష్ట కార్యక్రమాలను వైభవంగా నిర్వహించారు. శనివారం శ్రీమహాగణపతి పూజ ప్రారంభం, ప్రతిష్ట మహా ముఖ్యదినము పూజారంభం, మహాసంకల్ప పూర్వక మహాపూర్ణహుతి పంచగ్ని, దేవతావిసర్జన, భస్మాధారన. అగ్ని ప్రదక్షణ. అనంతరం పెద్దమ్మతల్లి, సంజీవరాయస్వామి వారి అభిషేక కుంభోత్సవము అనంతరం గ్రామంలో ఊరేగింపు నిర్వహించారు. పెద్దమ్మతల్లి,సంజీవరాయస్వామిలకు నవకుంభాభిషేకము మహాప్రాణ ప్రతిష్ట, మహాపంచామృత అభిషేక, మంత్రపుష్ప మహానివేదన, మహామంగళహారతి ఇచ్చారు. కుంభ తీర్థ వినియోగము, ఆనంతో షోడశ మహాదానాలు, భక్తులకు తీర్థప్రసాదాలను అందజేశారు. భక్తులు భారీగాతరలివచ్చి అన్నదానంలో పాల్గొన్నారు. ఈవేడుకలతో కాలనీలో పండుగవాతావరణం నెలకొంది. ఈకార్యక్రమాలలో తప్పెటఅలివేలమ్మ,పెద్దన్న,నరసింహులు, మంజునాథ్, తప్పెట కాటమయ్య. తప్పెట ఉపేంద్రబాబు తప్పెట నాగన్న, తప్పెట నరేష్ లతో పాటు గ్రామస్థులు, భక్తులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

# ఘనంగా కోటి గురుమూర్తి వర్ధంతి వేడుకలు

బత్తలపల్లి, జూలై 26 ప్రభాతవార్త



గురుమూర్తి ఘాట్ వద్ద నివాళులర్పిస్తున్న కుటుంబ సభ్యులు

మండలంలోని బీసీ వర్గాల నాయకుడు కోటి గురుమూర్తి 35వ వర్ధంతి వేడుకలను కుటుంబ సభ్యులు.. బంధుమిత్రులు మధ్య ఘనంగా నిర్వహించారు. శనివారం మండల కేంద్రమైన బత్తలపల్లిలోని కోటి గురుమూర్తి స్మృతి వనంలో హిందూ సాంప్రదాయం, కుటుంబ సాంప్రదాయం కనుగుణంగా వర్ధంతి వేడుకలను నిర్వహించారు. గురుమూర్తి ఘాటు వివిధ పుష్పాలతో అందంగా అలంకరించారు. మొదటగా కుటుంబ సభ్యులు కోటి గురులక్ష్మి, ఎంపీటీసీ సభ్యులు కోటి నరేష్కుమార్, మల్లీశ్వరి, వైఎస్సార్సీపీ జిల్లా ప్రధాన కార్యదర్శి కోటి సురేష్కుమార్, మమత తదితర కుటుంబ సభ్యులతో పాటు రక్తసంబంధీకులు, గ్రామస్తులు, అభిమానుల నడుమ పూజాధికార్యక్రమాలను నిర్వహించి ఘనంగా నివాళులర్పించారు. ఆనంతరం అన్నదాన కార్యక్రమం నిర్వహించారు. ఈ వేడుకలకు కుటుంబసభ్యులు పూజిత్ గురుశరణ్, యోక్షిత్అమ్. పన్విత్ గురునందన్లతో పాటు సాకే సురేష్, లోకేష్. తలారి సోము, గవ్వల రమేష్, కొంకా ప్రసాద్, అప్పస్వామి, కుమ్మరకిష్ట,పామలనారాయణస్వామిలతోపాటు మండలంలోని పలువురు సర్పంచులు, ఎంపీటీసీ సభ్యులు. వైఎస్సార్సీపీ నాయకులు, కార్యకర్తలు, కురుబ సంఘం నాయకులు పెద్ద సంఖ్యలో తరలివచ్చారు.

# సమగ్ర శిక్షలో ఖాళీ పోస్టులకు నోటిఫికేషన్ విడుదల

**మొత్తం 10 సెక్టోరియల్ ,అసిస్టెంట్ సెక్టోరియల్ పోస్టులు భర్తీ**

**ఆగస్టు 04 వ తేదీ లోపు దరఖాస్తు చేసుకోవాలి**

**ఏపీసి డాక్టర్ పి దేవరాజు**

కొత్తచెరువు జులై 26 ప్రభాతవార్త



శ్రీ సత్య సాయి జిల్లా కలెక్టర్ టీఎస్ చేతన్ ఉత్తర్వులు మేరకు. బుక్కపట్నం సమగ్ర శిక్ష ప్రాజెక్ట్ కార్యాలయం లో ఖాళీగా ఉన్న సెక్టోరియల్ ,అసిస్టెంట్ సెక్టోరియల్ మొత్తం 10 పోస్టులకు శనివారం నోటిఫికేషన్ విడుదల చేయడం జరిగిందని సమగ్ర శిక్ష ఏపీసి డాక్టర్ పి. దేవరాజ్ ఒక ప్రకటనలో తెలిపారు ఈ సందర్భంగా ఏపీసి మాట్లాడుతూ సత్య సాయి జిల్లాలో పనిచేస్తున్న స్కూల్ అసిస్టెంట్లు మరియు ఎస్జీ టీచర్స్ దరఖాస్తు కోరడమైనది ఈనెల 27వ తేదీ నుంచి ఆగస్టు 4వ తేదీ లోపు అర్హత కలిగిన అభ్యర్థులు అర్హత పత్రాలలో జతపరిచి బుక్కపట్నం సమగ్ర శిక్ష కార్యాలయం ( పాత డైట్ కాలేజ్) పని దినాల సమయంలో దరఖాస్తు చేసుకోవాలన్నారు సత్యసాయి జిల్లాలో పనిచేస్తున్న ఉపాధ్యాయులు మాత్రమే ఈ పోస్టులకు అర్హులు, సస్పెండ్ అయిన ఉపాధ్యాయులు గతంలో సమగ్రశిక్షలో పనిచేసిన ఉద్యోగులు ఈ పోస్టులకు అనర్హులు, అర్హులైన ఉపాధ్యాయులు నిర్ణీత వయసు 55 సంవత్సరాలులోపు ఉండాలి ప్రతి పోస్టుకు విడివిడిగా దరఖాస్తు చేసుకోవాలి సమగ్ర శిక్ష లో ఖాళీగా ఉన్న పోస్టుల వివరాలు ..ఇంక్లూజివ్ ఎడ్యుకేషన్ కోఆర్డినేటర్ 01, ఆల్టర్నేటివ్ స్కూలింగ్ కోఆర్డినేటర్ (అలెస్కో) 01, ప్లానింగ్ అండ్ ఎం ఐ ఎస్ కోఆర్డినేటర్ 01, కమ్యూనిటీ మొబలైజేషన్ ఆఫీసర్ (సీఎంఓ)01, అసిస్టెంట్ స్టాటిస్టికల్ ఆఫీసర్ (ఏఎస్ఓ) 02, అసిస్టెంట్ ఏ ఎం ఓ జనరల్ 01, అసిస్టెంట్ ప్రోగ్రామింగ్ ఆఫీసర్ (ఏపీఓ) 01, అసిస్టెంట్ గర్ల్ చైల్డ్ డెవలప్మెంట్ ఆఫీసర్ (ఏజీ సిడిఓ) 01, ఇంక్లూజివ్ ఎడ్యుకేషన్ కోఆర్డినేటర్ (ఐఇసి) 01 అర్హులైన అభ్యర్థులు తమ దరఖాస్తులను బుక్కపట్నం సమగ్ర శిక్ష కార్యాలయం( పాత డైట్ కాలేజ్) లో సమర్పించాలని కోరారు

# జెజిఎస్‌వై కింద 4.10 కోట్లతో మండలంలో పనులు

అగళి, జులై 26 ప్రభాతవార్త

అగళి మండలంలో జెజిఎస్‌వై జలజీవన్ మిషన్ కింద 4.10 కోట్లతో మండలంలో పనులను నిరన్వహిస్తామని, ఆర్‌డబ్ల్యూఎస్ ఏఈ విజయ్ తెలిపారు. అగళి పంచాయితీలో 37.3 లక్షలతో, రామనపల్లి పంచాయితీలో 33.7లక్షలతో, గాయత్రి కాలనీ ఉల్లెకెర దేవరహల్లి పంచాయితీలో 25.5, ఉల్లెకెర పంచాయితీలో 33.7, ఇనగలూరు పంచాయితీలో 33.4 కోట్లు, కోడిపల్లి పంచాయితీలో దాసే గౌడనపల్లి 34.6, హనుమనపల్లి 7.7, పూలపల్లి 19.3, కోడిహల్లిలో 33.7, మధూడి 33, కెంకెర 21.7, పి.బ్యాడిగెర 33.7, వడగుంటనపల్లి 21.7, ముకడాంపల్లిలో 34.1, ఇరిగేపల్లి 7.7 లక్షలతో మొత్తం మండలంలో 4.10 కోట్లతో జలజీవన్ మిషన్ కింద బోర్లు తవ్వించడం, పైప్‌లైన్ వేయించడం, ఇంటింటికీ కొళాయిలు పెట్టి తాగునీరు అందించడమే దీని ఉద్దేశ్యమన్నారు.

# వినాయకచవితి ఉత్సవాలపై గందరగోళం సృష్టించడం సరికాదు

గుంతకల్లు, జూలై 26 ప్రభాతవార్త



కౌన్సిలర్ సుధాకర్

వినాయకచవితి ఉత్సవాలపై ప్రతిపక్ష సభ్యులు గందరగోళం సృష్టించడం సరికాదని కౌన్సిలర్ వై.సుధాకర్ అన్నారు. శనివారం ఆయన మాట్లాడుతూ నిమజ్జనం రోజున చిన్నపిల్లలు, వృద్ధులు, వికలాంగులు రావడం జరుగుతుందన్నారు. వారిని దృష్టిలో వుంచుకొని నిమజ్జనం జరిపే కాలువ వద్ద గజఈతగాళ్ళను ఏర్పాటు చేయాలని చైర్‌పర్సన్, కమీషనర్‌ను కోరడం జరిగిందన్నారు. అయితే ప్రతిపక్ష సభ్యులు ఈ విషయంపై రాద్ధాంతం చేయాల్సిన అవసరం లేదని ఆయన పేర్కొన్నారు.

# మోటార్ల చోరీపై దద్దరిల్లిన కౌన్సిల్..!!

**-ఘటనపై అధికారులను నిలదీసిన కౌన్సిలర్లు**

**-దొంగతనం జరుగుతుందని కలగన్నానా కమీషనర్ వ్యంగ్యాస్త్రాలు**

**-కమీషనర్ తీరును తప్పు బట్టిన కౌన్సిలర్లు**



కౌన్సిల్ సమావేశంలో మాట్లాడుతున్న వైస్ చైర్‌పర్సన్ నైరుతిరెడ్డి

గుంతకల్లు, జూలై 26 ప్రభాతవార్త

తాగునీటిని పంపింగ్ చేయడానికి ఏర్పాటు చేసిన మోటార్ల చోరీపై కౌన్సిల్ దద్దరిల్లింది. ఈ ఘటనపై కౌన్సిలర్లు అధికారులను నిలదీశారు. శనివారం స్థానిక మున్సిపల్ కార్యాలయంలోని కౌన్సిల్ సమావేశ భవనంలో చైర్‌పర్సన్ ఎన్.భవాని అధ్యక్షతన కౌన్సిల్ సాధారణ సమావేశం జరిగింది. ఈ సందర్భంగా వైస్ చైర్‌పర్సన్ నైరుతిరెడ్డి మాట్లాడుతూ 40లక్షల విలువైన మోటార్లు దొంగతనానికి గురైతే అధికారులకు పట్టదా అని ప్రశ్నించారు. ఇంత పెద్ద దొంగతనం జరిగి నాలుగు రోజులు గడిచినా కనీసం కేసు ఎందుకు నమోదు కాలేదన్నారు. ఇలాంటి ఘటనలు గతంలో ఎన్నడూ జరగలేదన్నారు. డిఈ షబానా స్పందిస్తూ ఇద్దరు అనుమానితులను ఇప్పటికే పోలీసులకు అప్పగించి కేసు కూడా నమోదు చేయించామన్నారు. కమీషనర్ నయీమ్ అహమ్మద్ మాట్లాడుతూ దొంగతనం జరుగుతుందని కలగన్నానా అంటూ వ్యంగ్యాస్త్రాలు విసిరారు. దీంతో వైసిపి కౌన్సిలర్లు ఒక్కసారిగా లేచి కమీషనర్ తీరును ఎండగట్టారు. కౌన్సిలర్లు లింగన్న, సుమో బాషా, జెసిబి చాంద్, కోఆప్షన్ సభ్యులు రాజశేఖర్, గిడ్డమాబులు ప్రజల పన్నులతో కొన్న మోటార్లు దొంగతనానికి గురైతే కమీషనర్ అంత నిర్లక్ష్యంగా ఏమీ పట్టనట్లు మాట్లాడడం సరి కాదన్నారు. మున్సిపాలిటీకి మీలాంటి కమీషనర్ వుండడం చాలా సంతోషమని, మీ పనితీరు ఇలాగే కొనసాగాలని కౌన్సిలర్ నైరుతిరెడ్డి వ్యంగ్యంగా అన్నారు. ప్రోటోకాల్ పాటించకుండా అధికారిక కార్యక్రమాలకు అనధికార వ్యక్తులను ఎలా పిలుస్తారని ఆమె ప్రశ్నించారు. సమ్మర్ స్టోరేజ్ ట్యాంకు వద్ద జరిగిన జలహారతి కార్యక్రమానికి సంబంధించి తమకు సమాచారం లేదన్నారు. కమీషనర్‌కు వేరేవాటిపై వున్నశ్రద్ధ విధులపైలేదని విమర్శించారు. కేవలంమీ చేతగానితనంవల్లే పట్టణంలో పారిశుధ్యం అస్తవ్యస్తంగా తయారైందని ఆరోపించారు. కుక్కల బెడద తీవ్రతపై అధికారులు దృష్టి సారించాలని కౌన్సిలర్ కృపాకర్ కోరారు. 3వ వార్డు కౌన్సిలర్ గంగమ్మ మాట్లాడుతూ తమ వార్డులో చెట్లను తొలగించడానికి జెసిబి అడిగితే అధికారులు పట్టించుకోవడంలేదని వాపోయారు. వార్డులో తిరగలేకపోతున్నామని ఆవేదన వ్యక్తం చేశారు. కెపిఎస్ సినిమా థియేటర్ వద్ద కల్వర్టు ఏర్పాటు చేయాలని రెండు సంవత్సరాల నుండి అడుగుతున్నా పట్టించుకోలేదని కౌన్సిలర్ నాగరత్న అన్నారు. శ్రావణమాసం సందర్భంగా కసాపురం రోడ్డు రద్దీగా వుంటుందని, వాల్మీకి సర్కిల్ వద్ద విద్యుత్ స్తంభం అడ్డంగా వుండడంతో రాకపోకలకు తీవ్ర ఇబ్బందిగా మారిందన్నారు. అధికారులు స్పందించి వెంటనే స్తంభాన్ని తొలగించాలని కోరారు. అంతకుముందు వైసిపి కౌన్సిలర్లు లింగన్న, సుమో బాష, టిడిపి కౌన్సిలర్ వై.సుధాకర్‌ల మధ్య నిమజ్జనం ఏర్పాట్లపై తీవ్ర వాగ్వాదం చోటుచేసుకుంది. ఈ సమావేశంలో మున్సిపల్ అసిస్టెంట్ కమీషనర్ లక్ష్మి, డిఈ షబానా, ఏఈలు ప్రతాప్, సుదర్శన్, శానిటరీ ఇన్స్పెక్టర్లు వెంకటేశ్వర్లు, వేణుగోపాల్‌రెడ్డి, ఇతర సిబ్బంది పాల్గొన్నారు.

# సాయి శత జయంతి రథం ముందు... పల్లె పల్లెలో పండుగలా వేడుకలు

**-గోరంట్ల వీధుల్లో మారుమోగిన సత్యసాయి నామస్మరణ**

**-సాయి భజన మండలి జిల్లా కన్వీనర్ విజయలక్ష్మి, శివారెడ్డి, రథోత్సవం ఆధ్వర్యంలో కార్యక్రమాలు**

గోరంట్ల, జూలై 26 ప్రభాతవార్త



రథోత్సవానికి స్వాగతం పలుకుతున్న సాయి భక్తులు

భగవాన్ శ్రీసత్యసాయి బాబా శత జయంతి ఉత్సవాల నేపథ్యంలో శ్రీసత్యసాయి జిల్లా వ్యాప్తంగా గ్రామాల మీదుగా సాగుతున్న సత్యసాయిబాబా రథం శనివారం గోరంట్ల మండల కేంద్రానికి చేరుకుంది. శ్రీసత్యసాయి భజన మండలి జిల్లా కన్వీనర్ విజయలక్ష్మి, శివారెడ్డి, శ్రీసత్యసాయి రథోత్సవ బృందం ఆధ్వర్యంలో సాగిన ఈ కార్యక్రమాలకు గోరంట్ల మండలం, స్థానిక ప్రజలు ఘన స్వాగతం పలుకుతూ సత్యసాయి నామస్మరణతో గోరంట్ల వీధులు భక్తి పారవశంగా మారాయి. ఈ సందర్భంగా పట్టణంలోని గుమ్మయ్యగారిపల్లి నాలుగు రోడ్ల కూడలి వద్ద నుండి కసిరెడ్డిపల్లి వరకు నిర్వహించిన ఈ రథోత్సవ కార్యక్రమాల సందర్భంగా మహిళలు పెద్దఎత్తున జ్యోతుల ప్రదర్శన, చెక్కల కోలాటం, పిల్లల నృత్యాలు, సాయి కీర్తనలతో మార్మోగాయాయి. పట్టణ వీధుల్లో సత్యసాయి భక్తులు అడుగడుగునా సత్యసాయి చిత్రపటం వద్ద కొబ్బరికాయలు కొట్టి తీర్థ ప్రసాదాలు స్వీకరించారు. ఈ కార్యక్రమంలో దేవిస్వామి, భక్తవత్సలం, రత్నమయ్య, సుబ్బరాయుడు, బక్సం, గోపినాథ్, సత్యసాయి రథోత్సవ బృందం సభ్యులు పాల్గొన్నారు.



రథం ముందు కోలాటం చేస్తున్న విద్యార్థులు



కార్యక్రమాలను నిర్వహిస్తున్న నిర్వాహకులు

# మానవాళి అభివృద్ధికై పరిశోధనలు అవసరం

గుత్తి, జూలై 26 ప్రభాతవార్త




ప్రొఫెసర్ మాట్లాడుతున్న దృశ్యం

నేటి సమాజంలో మారుతున్న జీవనశైలి వైవిధ్యంలో ప్రతి ఒక్కరూ తమ వంతు కర్తవ్యంగా మానవాళి మేలు చేసే పరిశోధనలపై దృష్టి సారించాలని జెఎన్‌టియు ప్రొఫెసర్ సత్యనారాయణ సూచించారు. స్థానిక గేట్స్ ఇంజనీరింగ్ కళాశాలలో గత వారం రోజులుగా జరుగుతున్న బయో డిగ్రే డబుల్ పాలిమర్స్ అన్న అంశంపై ఆధునిక పరిశ్రమ స్థాపన నిమిత్తం వర్క్ షాప్ నిర్వహించారు. శనివారం ముగింపు సందర్భంగా ఆయన మాట్లాడుతూ హ్యూమానిటీస్ మరియు బేసిక్ సైన్సెస్ పట్ల విద్యార్థులు అవగాహన పెంపొందించుకోవాల్సిన ఆవశ్యకత ఎంతైనా వుందన్నారు. ఈ సందర్భంగా పలు అంశాలపై విద్యార్థులకు అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా విద్యార్థులకు ప్రదర్శనాత్మకంగా అభివృద్ధి గురించి పరిశ్రమల గురించి వివరించారు. ఈ కార్యక్రమంలో కరస్పాండెంట్ వికె పద్మావతి, ప్రిన్సిపాల్ డాక్టర్ సుధాకర్, ఏఓ ఇంతియాజ్‌బాషా, కోఆర్డినేటర్ డాక్టర్ హరిప్రియ, డాక్టర్ కాశింబి, తదితరులు పాల్గొన్నారు.

# 3.95 కోట్లు తల్లికి వందనం కింద ఇచ్చాం

**- నియోజకవర్గంలో 400 ట్రాన్స్‌ఫార్మర్లను రైతులకు అందించాం**

**- ఏపిఎం విధులకు సక్రమంగా హాజరు కారేమి..!**

**- సర్వ సభ్య సమావేశంలో జడ్పిటిసి ఉమేష్**



సమావేశంలో మాట్లాడుతున్న జడ్పిటిసి ఉమేష్

అగళి, జులై 26 ప్రభాతవార్త

శనివారం ఎంపిపి రేణుకా కామరాజు అధ్యక్షతన, ఎంపిడిఓ కార్యాలయంలో మండల సర్వ సభ్య సమావేశం జరిగింది. ఈ సమావేశాన్ని ఉద్దేశించి జడ్పిటిసి ఉమేష్ మాట్లాడుతూ.. ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు కూటమి ప్రభుత్వం అభివృద్ధి, సంక్షేమ పథకాలలో దూసుకుపోతోందని, అందులో భాగంగా తల్లికి వందనం కింద ఇటీవల తల్లుల ఖాతాల్లోకి మండలంలో 3.95 కోట్లు జమా చేసినట్లు జడ్పిటిసి ఉమేష్ తెలిపారు. 3,091 మంది విద్యార్థులకు ఇది ఉపయోగపడిందన్నారు. నియోజకవర్గంలోని రైతుల కోసం 400 ట్రాన్స్‌ఫార్మర్లు పంపిణీ చేశామని, అందులో అగళి మండలానికి సింహభాగం ఇచ్చామని ఎంపిపి రేణుకా కామరాజు, జడ్పిటిసి ఉమేష్, ఏడి రఘు తెలిపారు. గతంలో రైతు భరోసా అందని రైతులకు సాంకేతిక సమస్యలను పరిష్కరించి వారికి అందిస్తామని ఏఓ నాగరాజు తెలిపారు. డా.శివానంద మాట్లాడుతూ.. సీజనల్ వ్యాధులపై అప్రమత్తంగా ఉండాలని, టిబి రోగులకు 100 రోజుల ప్రత్యేక కార్యక్రమాన్ని నిర్వహిస్తామన్నారు. ఒకరికి ఇంటిలో టిబి ఉంటే అందరికీ సోకుతుందని, జాగ్రత్తగా మసలుకోవాలన్నారు. పిఎంజెవై కింద హెల్త్ క ఆర్డులను అందజేస్తామన్నారు. 10 లక్షల వరకు ఈ కార్డు ద్వారా వైద్యం చేయించుకోవచ్చన్నారు. విద్యుత్ లైన్‌మెన్ పోస్టు 20 నెలలుగా ఖాళీగా ఉందని, సర్పంచు ముద్దరాజు అనగా, ఏడి ఇన్‌చార్జ్‌గా నియమిస్తామన్నారు. కొత్తగా అగళి మండలానికి బొమ్మాసన పల్లి సమీపంలో కొత్త సబ్ స్టేషన్‌ను మంజూరు చేశామని, దానికి మంచి స్థలాన్ని తహశీల్దారు చూపించాలని ఏడి కోరారు. ఆర్‌డబ్ల్యూఎస్ పథకం కింద జల జీవన్ పనులు జరుగుతున్నాయని దాదాపు 4 కోట్లతో ఇంటింటికీ కొళాయి నీరు అందించే విధంగా చర్యలు తీసుకుంటున్నామన్నారు. హనుమనపల్లి, పూలపల్లి, జంగమరపల్లిలకు పైప్‌లైన్ వేయాలని కోరారు. మధూడి, గొల్లహల్లి గ్రామానికి కొత్త బోర్‌వెల్ కావాలని మార్కెట్‌యార్డు డైరెక్టర్ కెంచు యాదవ్ కోరారు. ఏపిఎం సక్రమంగా విధులకు హాజరు కారని, ఇప్పటికీ మూడు సార్లు కార్యాలయానికి వెళ్లి తనిఖీ చేయగా ఏపిఎం విధులకు దుమ్మా కొడుతున్నారని జడ్పిటిసి ఉమేష్ సభలో ఏపిఎంను ప్రశ్నించారు. విధులకు సక్రమంగా హాజరై, మహిళా సంఘాల గ్రుపులకు సేవలు అందించాలని సూచించారు.అగళి మండలానికి 2790 కొత్తగా ఇళ్ల కోసం దరఖాస్తులు చేసుకున్నట్లు హౌసింగ్ ఏఇ కిషోర్ తెలిపారు. ఏపిఓ మంజునాథ్ మాట్లాడుతూ.. అగళి మండలంలో 70 పశువులు, గొర్రెల షెడ్లను ఇచ్చామని, అవి 70 శాతం పనులు పూర్తి చేశామన్నారు. కొత్తగా 135 షెడ్లకు ప్రతిపాదనలు పంపామని హార్టికల్చర్ కింద మామిడి, ఫ్లోరీ కల్చర్ గులాబి, జాస్మిన్ పంటలకు 187 ఎకరాల్లో కొత్తగా అందిస్తామని తెలిపారు. ఎంఈఓ చంద్రశేఖర్‌నాయుడు మాట్లాడుతూ.. పాఠశాలలు తెరిచిన వెంటనే 3 జతల యూనిఫారంతోపాటు సర్వేపల్లి రాధకృష్ణ విద్య మిత్ర పథకం కింద బట్టలు, నోట్ పుస్తకాలు, టెక్స్ట్ బుక్కులు, షూలు, సాక్సులు వంటివి 9 అందించామన్నారు. అంగన్‌వాడీ టీచర్లు కూడా సక్రమంగా విధులకు హాజరు కావాలని, హాజరయ్యే విధంగా ఐసిడిఎస్ సూపర్ వైజర్ లీలావతి చొరవ తీసుకోవాలని మండల సభ్యులు కోరారు. ఈ కార్యక్రమంలో మార్కెట్‌యార్డు చైర్మన్ గురుమూర్తి, తహశీల్దారు సుబ్బారావు, సింగిల్ విండో అధ్యక్షులు కుమారస్వామి, మండల ఉపాధ్యక్షులు గాయత్రి హేమంత్, సర్పంచులు, ఎంపిటిసిలు అధికారులు, కార్యదర్శిలు హాజరయ్యారు.

# ప్లాస్టిక్ బహిష్కరణకై సహకరించండి

**-పాల డైరీలతో పాటు పలు దుకాణాలను తనిఖీ చేసిన ఇఓ సుబ్రహ్మణ్యం టీం**




డైరీలను తనిఖీ చేస్తున్న ఇఓ

గోరంట్ల, జూలై 26 ప్రభాతవార్త

ప్లాస్టిక్ నివారణ కార్యక్రమంలో భాగంగా ఉన్నతాధికారుల ఆదేశాల మేరకు గోరంట్ల మేజర్‌పంచాయతీ ఇఓ సుబ్రమణ్యం శనివారం పట్టణంలోని పలు ప్రాంతాల్లో ప్లాస్టిక్ వాడుతున్న పలు దుకాణాలపై తనిఖీలు నిర్వహించారు. ఈ సందర్భంగా ఇఓ సుబ్రహ్మణ్యం తన సిబ్బందితో కలిసి శనివారం ఉదయమే పట్టణంలోని పలు పాలడైరీల్లో విక్రయిస్తున్న కవర్లను పరిశీలిస్తూ ఇప్పటికే నోటీసులు ఇచ్చామని అయినప్పటికీ కొందరిలో మార్పు రాలేదని ఇప్పటికైనా ప్రమాదకరమైన ప్లాస్టిక్ వాడకాన్ని మానేయాలని లేనిపక్షంలో జరిమానాలు వుంటాయని వ్యాపార లైసెన్సులను సైతం రద్దు చేస్తామని ఆయన సుతి మెత్తగా వ్యాపారులను హెచ్చరించారు. ప్లాస్టిక్ నివారణపై గోరంట్ల మేజర్ పంచాయతీ పాలకులు, మండల అధికారులు చూపిస్తున్న చొరవ అభినందనీయమని ప్రజలు, వ్యాపారస్తులు సైతం సహకరించాలని పలువురు మేధావులు సూచిస్తున్నారు.

# జాతీయ రహదారిపై మొక్కలు నాటి నిరసన

గుత్తి, జూలై 26 ప్రభాతవార్త



రోడ్డుపై మొక్కలు నాటుతూ నిరసన వ్యక్తం చేస్తున్న దృశ్యం

గుత్తి పట్టణంలోని 63వ ప్రధాన జాతీయ రహదారి గోతుల వల్ల వాహనదారులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని శనివారం డివైఎఫ్ఐ ఆధ్వర్యంలో నిరసన చేపట్టారు. ఈ సందర్భంగా వారు గోతుల్లో మొక్కలు నాటి తమ నిరసన వ్యక్తం చేశారు. పంట భూముల కంటే అధ్వానంగా జాతీయ రహదారులు తయారయ్యాయని వారు విమర్శించారు. ఇప్పటికైనా అధికారులు స్పందించి రోడ్లను మరమత్తు చేయాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో నాయకులు అశోక్, చందు, అలీ, ప్రశాంత్, సయ్యద్, రంగా, రమేష్, నవీన్, తదితరులు పాల్గొన్నారు.

# ఆంజనేయస్వామికి శ్రావణ మాస పూజలు...!

ధర్మవరం, జూలై 26(ప్రభాతవార్త)



శ్రావణ మాసం తొలిశనివారం పట్టణంలోని పుట్టపర్తి రహదారి ప్రక్కన గల షిర్డీసాయిబాబా ఆలయ ఆవరణంలో ఉన్న ఆం జనేయస్వామికి శ్రావణ మాస పూజలుచేశారు. ఈసందర్భంగా ఆంజనేయునికి తమలపాకులు, తులసీ ఆకులు, వివిధ రకాల పూలతో అలంకరించి అర్చకులు పూజలుచేశారు. భక్తులు పాల్గొని ఆంజనేయస్వామికి ప్రత్యేక పూజలు చేయించారు. అదేవిధంగా పట్టణంలోని అంజనేయస్వామి ఆలయాల్లో శ్రావణ మాస పూజలను నిర్వహించారు.

## ఢిల్లీలో జరిగే స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలకు వ్యాసాపురం సర్పంచ్ కె.సీతారాములు

**-ఉమ్మడి అనంతపురం జిల్లా నుండి ఒకే ఒక్కడికి అరుదైన అవకాశం**



వ్యాసాపురం గ్రామ సర్పంచ్ కె.సీతారాములు

ఉరవకొండ, జూలై 26 ప్రభాతవార్త

ఆగస్టు 15న దేశ రాజధాని ఢిల్లీలో ఎర్రకోటవద్ద జరిగే స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలకు హాజరు కావాలని ఉరవకొండ మండల వ్యాసాపురం గ్రామ సర్పంచ్ కె.సీతారాములుకు ఆహ్వానం లభించింది. కేంద్ర గ్రామీణాభివృద్ధి పంచాయతీ రాజ్‌శాఖ రాష్ట్ర వ్యాప్తంగా 10 మంది సర్పంచులను వేడుకల్లో పాల్గొనే అవకాశం కల్పించగా అందులో ఉమ్మడి అనంతపురం జిల్లా నుండి వ్యాసాపురం గ్రామ సర్పంచ్ కె.సీతారాములు అరుదైన అవకాశాన్ని దక్కించుకున్నారు. ఇదివరకే ఆయన ఉత్తమ సర్పంచ్‌గా అవార్డు సైతం అందుకొని ఉండటం విశేషంగా చెప్పాలి. వేడుకల్లో పాల్గొనడానికి రానుపోను ప్రయాణం, వసతి సౌకర్యాలను కేంద్ర ప్రభుత్వమే కల్పించనుంది. ఈ సందర్భంగా సర్పంచ్ కె.సీతారాములు 'ప్రభాతవార్త'తో మాట్లాడుతూ ఢిల్లీలో జరిగే స్వాతంత్ర్య దినోత్సవ వేడుకల్లో పాల్గొనే అవకాశం రావడం ఎంతో సంతోషంగా ఉందని అన్నారు.

## ఇంటర్‌లో ప్రతిభ కనబర్చిన విద్యార్థులకు నగదు ప్రోత్సాహకాలు

**-కళాశాలలో 1987-89లో ఇంటర్ చదివిన పూర్వ విద్యార్థులచే కార్యక్రమం**

ఉరవకొండ, జూలై 26 ప్రభాతవార్త



నగదు పురస్కారాలు అందుకున్న విద్యార్థులతో పూర్వ విద్యార్థులు

పట్టణంలోని ఎస్.కె.ప్రభుత్వ జూనియర్, బాలికల జూనియర్ కళాశాలలో గత విద్యా సంవత్సరంలో ఇంటర్మీడియట్ ఎంపీసీ, బైపీసీ గ్రూపుల్లో అత్యుత్తమమైన మార్కులు సాధించి ప్రథమ, ద్వితీయ స్థానాల్లో నిలిచిన నలుగురు విద్యార్థులకు ఒక్కొక్కరికి 5,000 రూపాయల వంతున అదే కళాశాలలో 1987-89 మధ్య ఇంటర్ పూర్తి చేసిన పూర్వ విద్యార్థులు నగదు ప్రోత్సాహకాలు అందించారు. స్థానిక కళాశాలలో శనివారం ఇంచార్జ్ ప్రిన్సిపాల్ రమేష్ అధ్యక్షతన జరిగిన కార్యక్రమానికి మండల విద్యాధికారులు ఈశ్వరప్ప, రమాదేవి ముఖ్య అతిథులుగా హాజరయ్యారు. ఈ సందర్భంగా విద్యార్థులు యు.హర్షవర్ధన్ (950), ఎ.అంజి (940), ఎం.లలిత (960), బి.మహిమ జ్యోతి (926)లు నగదు ప్రోత్సాహకాలను అందుకున్నారు. ఈ కార్యక్రమంలో కళాశాల పూర్వ విద్యార్థులు శశికళ, సాకే భాస్కర్, మాధవిలత, తాటికొండ వెంకట్, వెంకటేష్‌బాబు, విజయ్‌కుమార్, రామాంజినేయులు, కృష్ణమూర్తి, భీమలింగ, విశ్వేశ్వరబాబు, అధ్యాపకులు ప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.

## పంచముఖ ఆంజినేయస్వామి ఆలయంలో ప్రత్యేక పూజలు



**-శ్రావణ మాసం తొలి శనివారం కావడంతో భక్తుల రద్దీ**

ఉరవకొండ, జూన్ 25 ప్రభాతవార్త

ఉరవకొండ పట్టణంలోని డ్రైవర్స్ కాలనీలోగల పంచముఖ ఆంజినేయస్వామి ఆలయంలో స్వస్తిశ్రీ విశ్వావసునామ సంవత్సరం శ్రావణ తొలి శనివారం సందర్భంగా ప్రత్యేక పూజలు జరిగాయి. ఆలయ అర్చకులు సాయి ఆధ్వర్యంలో ఉదయం స్వామివారి మూలవిరాట్‌కు అభిషేకాలు, ఆకుపూజలు నిర్వహించారు. భక్తులు పెద్దఎత్తున తరలివచ్చి స్వామివారికి దర్శించుకొని అర్చనలు, పూజలు చేయించగా వారి తీర్థ ప్రసాదాలను పంచి పెట్టారు.

## ముఖ్యమంత్రికి, మంత్రులకు ఎమ్మెల్యేకు ప్రత్యేక ధన్యవాదాలు



ఎమ్మెల్యే పరిటాల సునీతకు కృతజ్ఞతలు తెలియజేస్తున్న దృశ్యం

రామగిరి, జులై 26 ప్రభాతవార్త

రాప్తాడు నియోజకవర్గం మండలం, భోగినేపల్లి గ్రామంలోని శ్రీ చెన్నకేశవ స్వామి దేవస్థానం పనుల పునరుద్ధరణ కోసం, 65లక్షల 60వేల రూపాయలు దేవాదాయ శాఖ నిధులు మంజూరైన సందర్భంగా శనివారం వెంకటాపురంలో రాప్తాడు శాసనసభ్యురాలు పరిటాల సునీతని కలిసి హృదయపూర్వక కృతజ్ఞతలు తెలియజేశారు. అదే విధంగా ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడుతో పాటు రాష్ట్ర దేవాదాయ, ధర్మాదాయ శాఖ మంత్రి ఆనం రామనారాయణ రెడ్డికి ప్రత్యేక ధన్యవాదాలు తెలియజేశారు.

## సైనికుల సేవలు వెలకట్టలేనివి

**- కమీషనర్ జబ్బార్‌మియా**

గుత్తి, జూలై 26 ప్రభాతవార్త



మాజీ సైనికులను సన్మానిస్తున్న దృశ్యం

తమ ప్రాణాలను పణంగా పెట్టి సరిహద్దుల్లో దేశ రక్షణకై విధులు నిర్వహిస్తున్న సైనికుల సేవలు వెలకట్టలేనివని మున్సిపల్ కమీషనర్ జబ్బార్‌మియా పేర్కొన్నారు. కార్గిల్ దినోత్సవం పురస్కరించుకొని శనివారం గుత్తి కోటలోని పురావస్తు కార్యాలయంలో మాజీ సైనికులకు ఘన సన్మానం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ దేశ సేవ కోసం సైనికులు చేసిన ప్రాణత్యాగం చాలా గొప్పదన్నారు. విద్యార్థులు దేశ సంక్షేమం దృష్ట్యా సైన్యంలో చేరి దేశ రక్షణకు పాటుపడాలని ఆయన సూచించారు. అనంతరం మాజీ సైనికులకు ఘనంగా సన్మానం చేశారు. ఈ కార్యక్రమంలో జిల్లా పురావస్తు శాఖ అధికారి యోగేష్, గుత్తి కోట సంరక్షణ సమితి అధ్యక్షుడు విజయభాస్కర్‌చౌదరి, హెడ్మాస్టర్ సుభాన్, ఏఎస్ఐ మాణిక్యం, హరినాథ్, మాజీ సైనికుల సంఘం అధ్యక్ష, కార్యదర్శులు రామమూర్తి, కృష్ణయ్య, సభ్యులు నాగేంద్ర, మహబూబ్‌బాషా, రాజగోపాల్, వీరనారాయణ, గంగాధర్, తదితరులు పాల్గొన్నారు.

## ప్రైవేట్ పాఠశాలలపై చర్యలు తీసుకోవాలి

గుంతకల్లు, జూలై 26 ప్రభాతవార్త



ఎంఇఒకు వినతిపత్రం అందచేస్తున్న విద్యార్థి సంఘం నాయకులు

పట్టణంలో నిబంధనలకు విరుద్ధంగా నిర్వహిస్తున్న ప్రైవేట్, కార్పోరేట్ పాఠశాలలపై చర్యలు తీసుకోవాలని వైఎస్ఆర్‌సిపి, ఎన్ఎస్‌యుఐ విద్యార్థి సంఘాల ఆధ్వర్యంలో మండల విద్యాధికారి మస్తాన్‌రావుకు శనివారం వినతిపత్రం అందచేశారు. ఈ సందర్భంగా నాయకులు వంశీయాదవ్, అక్షయ్‌లు మాట్లాడుతూ పాఠశాలల్లో సమయపాలన పాటించడం లేదన్నారు. అలాగే మరికొన్ని పాఠశాలలు ఒక భవనానికి అనుమతి తీసుకొని రెండు మూడు భవనాలల్లో తరగతి గదులను నిర్వహిస్తున్నారన్నారు. ప్రభుత్వ నిబంధనలను పాటించకుండా అధిక ఫీజులను ఇష్టానుసారంగా వసూలు చేస్తున్నారని ఆరోపించారు. అధికారులు స్పందించి చర్యలు తీసుకోవాలని వారు డిమాండ్ చేశారు.

## నిందితులను కఠినంగా శిక్షించాలి

గుత్తి, జూలై 26 ప్రభాతవార్త



నాయకులు మాట్లాడుతున్న దృశ్యం

మైనర్ బాలిక పట్ల అత్యాచారానికి పాల్పడిన నిందితులను కఠినంగా శిక్షించాలని వైకాపా నేతలు డిమాండ్ చేశారు. శనివారం స్థానిక ఆర్‌అండ్‌బిలో జరిగిన విలేఖరుల సమావేశంలో నియోజకవర్గ మహిళా అధ్యక్షురాలు వరలక్ష్మియాదవ్, కౌన్సిలర్ వరదరాజులు, నాయకులు మాట్లాడుతూ ఓ బాలికపై 14 మంది అమానుషంగా అత్యాచారానికి పాల్పడి ఆమెను గర్భవతి చేసిన సంఘటనలో నిందితులకు కఠిన శిక్ష విధించాలని డిమాండ్ చేశారు. ఆ బాలికకు న్యాయం చేయని పక్షంలో, తాము ప్రజా కోర్టులో తేల్చుకుంటామని వారు సవాల్ విసిరారు. ఈ సమావేశంలో పార్టీ కన్వీనర్లు మధు, గంగరాజు, రాష్ట్ర నాయకులు సిబి రంగారెడ్డి, జిల్లా నాయకులు సుభాష్‌రెడ్డి, గురుప్రసాద్, రంగస్వామి, అన్సర్, కౌన్సిలర్ శివ, మహమ్మద్‌షఫీ ఎస్‌సి సెల్ కన్వీనర్ మల్లికార్జున, ఆంజనేయులు, ఎస్‌టి సెల్ కన్వీనర్ విజయకుమార్, లాలూనాయక్, తదితరులు పాల్గొన్నారు.

## ఈ క్రాప్ బుకింగ్ పట్ల రైతులకు అవగాహన కల్పించాలి

గుత్తి, జూలై 26 ప్రభాతవార్త



అధికారులతో సమీక్షిస్తున్న దృశ్యం

గుత్తి వ్యవసాయ డివిజన్ పరిధిలో అన్ని మండలాలు రైతులకు ఈ క్రాపింగ్ మరియు బీమా పట్ల రైతులకు అవగాహన కల్పించాలని వ్యవసాయ శాఖ ఏడిఏ వెంకటరాముడు సూచించారు. స్థానిక కార్యాలయంలో ఆయన మండల వ్యవసాయ అధికారులతో సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రైతులకు ప్రత్నామ్యాయ పంటల సాగు గురించి అవగాహన కల్పించాలన్నారు. అదేవిధంగా పలు అంశాలపై ఆయన సూచించారు. ఈ సమావేశంలో స్థానిక వ్యవసాయ అధికారి ముస్తాక్‌అహ్మద్, పామిడి ఏఒ విజయ్‌కుమార్, పెద్దవడుగూరు ఏఒ మునికృష్ణ, శింగనమల ఏఒ అన్వేష్‌కుమార్, యాడికి ఏఒ మహబూబ్‌బాషా, టెక్నికల్ ఏఒ మంజుల, ఫయాజ్, పాల్గొన్నారు.

## అక్రమ మద్యం స్వాధీనం - మహిళ అరెస్ట్

గుత్తి, జూలై 26 ప్రభాతవార్త



మద్యం స్వాధీనం చేసుకున్న దృశ్యం

గుత్తి ఎక్సైజ్ మరియు ప్రోహిబిషన్ శాఖ సర్కిల్ పరిధిలో శనివారం దాడులు నిర్వహించి ఒక మహిళ వద్ద నాటుసారాతో పాటు, కర్ణాటక మద్యాన్ని స్వాధీనం చేసుకున్నట్లు సిఐ ఉమాదేవి తెలిపారు. కర్నూలు జిల్లా తుగ్గలి మండలానికి చెందిన పద్మావతి అనే మహిళ వద్ద 12 లీటర్ల నాటుసారా, 106 ప్యాకెట్లు కర్ణాటక మద్యాన్ని స్వాధీనం చేసుకుని ఆమెను అరెస్ట్ చేసి రిమాండ్‌కు తరలించామన్నారు. ఈ దాడుల్లో ఎస్ఐ గోపాల్, సిబ్బంది వెంకటనారాయణ, నాగవేణి, వెంకటేశులు, నరసింహారాజు, శివయ్య, సునీత పాల్గొన్నారు.

## సత్యసాయి సేవలు చిరస్మరణీయం

**-సత్యసాయి శత జయంతోత్సవ రథయాత్ర**

**- పాల్గొన్న సత్యసాయి భక్తులు**

చిలమత్తూరు, జూలై 26 ప్రభాతవార్త



రథయాత్రలో పాల్గొన్న భక్తులు

భగవాన్ శ్రీసత్య సాయిబాబా శత జయంతోత్సవం సందర్భంగా ముందస్తుగా చేపట్టిన బాబా రథం సందర్శన యాత్ర శనివారం చిలమత్తూరుకు చేరుకుంది. రథంలో వున్న బాబా చిత్రపటానికి పూలమాలలు వేసిన భక్తులు మెయిన్ రోడ్డు గుండా రథం ముందు బాబా కీర్తనలు ఆలపిస్తూ బాబా సేవలను స్మరించుకున్నారు. అనంతరం కొబ్బరి కాయలు కొట్టి బాబాపై వారికి గల విశ్వసనీయత చూపుతూ దేశ వ్యాప్త రథయాత్ర దిగ్విజయంగా ముగియాలని భక్తులు కోరారు.

## లయన్స్ క్లబ్ ఆధ్వర్యంలో కార్గిల్ దినోత్సవం

**క్యాండిళ్ళు వెలిగించి అమరవీరులకు ఘన నివాళి**

ఉరవకొండ, జూలై 26 ప్రభాతవార్త

ఉరవకొండ లయన్స్ క్లబ్ ఆధ్వర్యంలో శనివారం రాత్రి కార్గిల్ దినోత్సవం జరిగింది. స్థానిక క్లబ్ స్టడీ, యోగ కేంద్రంలో క్లబ్ ప్రతినిధులు క్యాండిళ్ళు వెలిగించి కార్గిల్ యుద్ధంలో అమరులైన వీర జవాన్లకు ఘనంగా నివాళులర్పించారు. ఈ సందర్భంగా క్లబ్ ప్రతినిధులు మాట్లాడుతూ కార్గిల్ యుద్ధం లో భారతదేశం విజయం సాధించి పాకిస్తాన్ కు గట్టిగా బుద్ధి చెప్పిందన్నారు. యుద్ధంలో వీరోచిత పోరాటం చేసిన జవాన్ల త్యాగం చిరస్మరణీయమన్నారు. ఈకార్యక్రమంలో క్లబ్‌అధ్యక్షులు బి.లక్ష్మీనారాయణ, కార్యదర్శి కె.వేదమూర్తి, క్లబ్ ప్రతినిధులు ఏళ్ళ ప్రభాకర్ నాయుడు, పి.నూర్ మొహమ్మద్, సప్తగిరి మల్లికార్జున, టి.గణేష్ బాబు, రెడ్డిమాసి సత్యనారాయణ, ఎం.సి.జయకృష్ణ తదితరులు పాల్గొన్నారు.



క్యాండిల్ వెలిగించి అమరవీరులకు నివాళులర్పిస్తున్న క్లబ్ ప్రతినిధులు

## బీజేపీ రాష్ట్ర అధ్యక్షుల పర్యటనను విజయవంతం చేయండి

**జిల్లా అధ్యక్షుడు జీఎం శేఖర్**



మాట్లాడుతున్న బీజేపీ జిల్లా అధ్యక్షుడు జీఎంశేఖర్

ధర్మవరం,జూలై 26(ప్రభాతవార్త)

బీజేపీ రాష్ట్ర అధ్యక్షులు పి.వి.ఎన్ మాదవ్ ఈనెల 31న సత్యసాయిజిల్లా పర్యటనకు విచ్చేస్తున్నారని. ఆయన పర్యటనను విజయవం తం చేయాలని పార్టీనాయకులకు బీజేపీ జిల్లా అధ్యక్షుడు జీఎం శేఖర్ పిలుపు నిచ్చారు. ఈ సందర్భంగా స్థానిక ఎన్డీఏ కార్యాలయంలో శనివారం ఆయన ధర్మవరం నియోజకవర్గానికి చెందిన అన్ని మండలాల అధ్యక్షులు, ప్రముఖ బీజేపీ నాయకులతో సన్నాహక సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగాజీఎం శేఖర్ మాట్లాడుతూ.. బీజేపీ రాష్ట్ర అధ్యక్షుడు పీవీఎన్ మాదవ్ జిల్లాకు మొదటి సారిగా వస్తున్నారని ఆయన పర్యటన నేపథ్యంలో అందరూ ఘనస్వాగతం పలికాలన్నారు. రాష్ట్రస్థాయిలో పార్టీ మార్గదర్శకత్వాన్ని అందిస్తున్న రాష్ట్ర అధ్యక్షుడు పర్యటన ద్వారా జిల్లా రాజకీయాలకు నూతన ఊపిరి అందనుందన్నారు. ఈ కార్యక్రమంలో బీజేపీ జాతీయ కౌన్సిల్ సభ్యులు అంబటిసతీష్ కుమార్, జనసమీకరణ ఇన్చార్జ్ సుదర్శన్, ఉత్తమరెడ్డి, జిల్లా ప్రధానకార్యదర్శిసాకే ఓబులేశు, పట్టణ అధ్యక్షుడు జింకాచంద్ర,రూరల్ అధ్యక్షుడు గొట్లూరు చంద్ర తదితరులు పాల్గొన్నారు.

## అప్పుల బాధతో చేనేత కార్మికుడి ఆత్మహత్య...!

ధర్మవరం, జూలై 26(ప్రభాతవార్త)



యర్రజోడు శ్రీరాములు (ఫైల్ ఫోటో)

అప్పులబాధతో ఓ చేనేత కార్మికుడు ఆత్మహత్య చేసుకున్న సంఘటన శనివారం సాయంత్రం చోటు చేసుకుంది. స్థానికులు, టూటౌన్ సీఐ రెడ్డప్ప తెలిపిన వివరాల మేరకు... పట్టణంలోని వైఎస్ఆర్ కాలనీకి చెందిన యర్రజోడు శ్రీరాములు(56) కూలిమగ్గం నేస్తూ కుటుంబాన్ని పోషించుకుంటుండేవాడు. అయితే కూలిమగ్గం ద్వారా నేసిన చీరలకు గిట్టుబాటు ధర లబిం చలేదు. దీనికి తోడు మద్యానికి బానిసై తరచూ మద్యం సేవించేవాడు. దీంతో కుటుంబపోషణ భారమైంది. దీంతో దాదాపు రూ.10లక్షల దాకా అప్పులు చేశాడు. ఈ అప్పులను ఎలా తీర్చాలోనని కుటుంబసభ్యులతో తరచూ చెబుతుం డేవారన్నారు. ఈ క్రమంలో మనస్థాపానికి గురైన చేనేత కార్మికుడు ఇంటిలోఎవరు లేని సమయంలో ఉరివేసుకుని ఆత్మహత్యకు పాల్పడ్డాడు. విషయం స్థానికుల ద్వారా తెలుసుకున్న టూటౌన్ పోలీసులు సంఘటనా స్థలానికి చేరుకుని పరిశీలించి భార్య అమరావతిని ఆత్మహత్యకుగల కారణాలను అడిగితెలుసుకున్నారు. పోస్టుమార్టంనిమిత్తం మృతదేహాన్ని స్థానిక ప్రభుత్వాస్పత్రికి తరలించారు. మృతుని భార్య అమరావతి పిర్యాదు మేరకు కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేపడుతున్నట్టు సీఐ తెలిపారు. మృతునికి భార్యతోపాటు ఐదు మంది కుమార్తెలు సుగుణ, జయలక్ష్మి, లీలావతి, భారతి, మోనిక ఉన్నారు.

## మట్కా ఆడుతున్న ముగ్గురు అరెస్టు

**రూ.32,500 నగదు, మట్కా పట్టీలు స్వాధీనం**

ఉరవకొండ, జూలై 26 ప్రభాతవార్త



పట్టుబడిన మట్కా ఆడుతున్న వారితో యుపిఎస్ సీఐ బి.మహానంది సిబ్బంది

ఉరవకొండ పట్టణంలోని గవిమఠం వద్ద మట్కా ఆడుతున్న ముగ్గురు వ్యక్తులను అరెస్టు చేసి వారివద్ద నుండి 32,500 నగదుతోపాటు మట్కా చీటీలు, పెన్నులు, రెండు మొబైల్ ఫోన్లను స్వాధీనం చేసుకోవడం జరిగిందని యూపిఎస్ సీఐ బి.మహానంది శనివారం తెలిపారు. ఖచ్చితమైన సమాచారంతో సిబ్బంది, పెద్ద మనుషులతో కలిసి గవిమఠం వద్దకు వెళ్లి పట్టణానికి చెందిన ముగ్గురిని అరెస్టు చేసి కేసు నమోదు చేసినట్లు సిఐ వివరించారు.

## వైభవంగా ప్రారంభమైన ఉండబండ వీరభద్రస్వామి బ్రహ్మోత్సవాలు

**శాస్త్రోక్తంగా కొనసాగిన ధ్వజారోహణ కార్యక్రమం**

**వీరభద్రస్వామి, భద్రకాళి అమ్మవార్లకు ప్రత్యేక పూజలు**

**గజ వాహనంపై విహరించిన భద్రకాళీ సమేత వీరభద్రస్వామి**

ఉరవకొండ, జూలై 26 ప్రభాతవార్త



ధ్వజారోహణ కార్యక్రమాన్ని నిర్వహిస్తున్న దృశ్యం

నియోజకవర్గం లోని విడపనకల్లు మండలం పాల్తూరు గ్రామంలో వెలిసిన ఉండబండ వీరభద్రస్వామి వారి బ్రహ్మోత్సవాలు స్వస్తిశ్రీ విశ్వావాసు నామ సంవత్సరం శ్రావణ శుద్ధ విదియ శనివారం వైభవంగా





ప్రారంభమయ్యాయి. ఆలయకార్యనిర్వహణ అధికారికె.విజయ్‌కుమార్ ఆధ్వర్యంలో ఉదయం సుప్రభాత సేవ, అగ్రోదకం, ఆలయ ప్రవేశం, గణపతి, గౌరీపూజ, స్వస్తివాచనము, నాంది తదితర పూజా కార్యక్రమాలు జరిగాయి. అనంతరం ప్రధాన ఆలయం ముందు ధ్వజారోహణ కార్యక్రమం శాస్త్రోక్తంగా భక్తి శ్రద్ధల నడుమ నిర్వహించారు. సాయంత్రం గజవాహన సేవ అంగరంగ వైభవంగా కొనసాగింది. ఉదయం వీరభద్రస్వామి, భద్రకాళి అమ్మవార్ల మూలవిరాట్లకు విశేషఅభిషేకాలు, ప్రత్యేక పూజలు కొనసాగాయి. పాల్తూరు, చుట్టుపక్కల గ్రామాల నుండే కాకుండా కర్ణాటక ప్రాంతం నుండి కూడా పెద్ద ఎత్తున భక్తులు తరలివచ్చి ఉత్సవాల్లో పాల్గొన్నారు. బ్రహ్మోత్సవాల్లో భాగంగా ఈనెల 29న నంది వాహన సేవ, 30న రథోత్సవం జరగనుంది. ఈ కార్యక్రమంలో ఉత్సవ దాతలు కర్ణాటక రాష్ట్రం బళ్ళారికి చెందిన రాజ్ కుమార్ గుప్తా, ఎస్.బి.కృష్ణ, బ్రహ్మోత్సవ కమిటీ సభ్యులు రుద్రప్ప, శశిధర్ గౌడ్, వీరభద్ర ఆచారి తదితరులు పాల్గొన్నారు.

## పెన్నహోబిళంలో కనువిందు చేస్తున్న జలపాతాలు..!!

**-ఎంపీఆర్‌కు లింక్ ఛానల్ నుండి 500 క్యూసెక్కుల నీరు విడుదల**

**-పర్యాటకులను ఆహ్లాదపరుస్తున్న తుంగభద్ర జలపాతాల సోయగాలు**

ఉరవకొండ, ఆగస్టు 26 ప్రభాతవార్త




పెన్నహోబిళంలో కల్వర్టుపై నుండి క్రిందకు దుముకుతున్న నీరు



ఆకట్టుకునే ఉగ్రనరసింహుడు, హిరణ్యకసిపుడు, ప్రహల్లాదుని విగ్రహాలు

ఉరవకొండ మండల పరిధిలోని ప్రసిద్ధ పుణ్యక్షేత్రం పెన్నహోబిళం పరిసరాల్లో జలపాతాలు పర్యాటకులను కనువిందు చేస్తున్నాయి. ఈనెల 10వ తేదీన తుంగభద్ర





లక్ష్మీనరసింహస్వామి మూలవిరాట్, ఉద్భవలక్ష్మి అమ్మవారి మూలవిరాట్

జలాశయం నుంచి హెచ్ఎల్‌సీ కాలువకు నీటిని విడుదల జరుగగా 22వ తేదీ నుండి మండల పరిధిలోని మోపిడి గ్రామంవద్దగల లింక్ ఛానల్ నుండి ఎంపీఆర్‌కు (మిడ్ పెన్నార్ రిజర్వాయర్) ప్రధాన కాలువలో వస్తున్న మొత్తం నీటిని 500 క్యూసెక్కుల మేర నీటిని విడుదల చేస్తున్నారు. పెన్నహోబిళం క్షేత్రం గుండా ఎంపీఆర్ కాలువ ప్రవహిస్తూ పర్యాటకులను ఆకర్షిస్తోంది. ఆనకట్టపై నుండి క్రిందకు దుమికే నీరు చూపరులను కట్టిపడేస్తోంది. క్షేత్రం గుండా నీరు పారుతున్న విషయం ఇప్పుడిప్పుడే పర్యాటకులకు తెలుస్తుండగా అతికొద్ది మంది మాత్రమే జలపాతాలను చూడటానికి వస్తున్నారు. కొండమీదగల లక్ష్మీనరసింహస్వామివారిని, కొండ క్రింద గల ఉద్భవలక్ష్మి అమ్మవారి ఆలయాలను, ప్రధాన ఆలయం ముందుగల ఉగ్రనరసింహస్వామి, ప్రహల్లాదుడు, హిరణ్యకసిపుడు విగ్రహాలను దర్శించుకొంటున్నారు. పెన్నహోబిళానికి సమీపంలోని యేటి గంగమ్మ దేవాలయంను సందర్శించి అక్కడ నీటి ప్రవాహంలోనూ హాయిగా గడుపుతున్నారు. నీటి ప్రవాహం ఇప్పుడిప్పుడే మొదలవుతున్న నేపథ్యంలో పర్యాటకులు నీటి ప్రవాహంలోకి దిగి సెల్ఫీలు తీసుకొంటూ పర్యాటకులు ప్రమాదాలకు గురికాకుండా ఆయన అధికారులు చర్యలు చేపట్టి సిబ్బంది పర్యవేక్షణ ఏర్పాటు చేయాల్సి ఉంది. ఉరవకొండ మండల కేంద్రానికి కేవలం 11.5 కిలో మీటర్ల దూరంలో, జిల్లా కేంద్రం నుండి 42 కిలో మీటర్ల దూరంలోనున్న పెన్నహోబిళ క్షేత్రం పర్యాటకులు, భక్తులకు అహల్లాదాన్ని, ఆనందాన్ని పంచుతుండటం విశేషం.

## నేడు జిల్లాస్థాయి యోగాసన పోటీలు...!

ధర్మవరం,జూలై 26(ప్రభాతవార్త)

పట్టణంలోని బీఎస్ఆర్ బాలికల మున్సిపల్ ఉన్నతపాఠశాలలో ఆదివారం జిల్లాస్తాయి యోగాసనా పోటీలు నిర్వహిం చనున్నట్టు యోగా అసోషియేషన్ జిల్లా అధ్యక్షుడు సోమేశ్వరరెడ్డి శనివారం ఒక ప్రకటనలో తెలిపారు. ఈ పోటీలలో 10 సంవత్సరాల నుండి 55 సంవత్సరాల లోపు ఉన్న వారందరూ పోటీలలో పాల్గొనవచ్చన్నారు.

## ధర్మవరం పోలీస్ సబ్ డివిజన్‌లో అధిక క్రైమ్ కేసులు చేధించిన పోలీసు...!

**ప్రశంశాపత్రంతో అభినందించిన జిల్లా ఎస్పీ...!**

ధర్మవరం,జూలై 26(ప్రభాతవార్త)

ధర్మవరం సబ్ డివిజన్ లో క్రైమ్ కేసులు ఎక్కువగా ఛేధించి వృత్తిలో ఉత్తమ సేవలు అందించిన ధర్మవరం 2టౌన్ కానిస్టేబుల్ శ.రాజప్ప శనివారం మధ్యహ్నం జిల్లా ఎస్పీ వి. రత్న చేతులమీదుగా ప్రశంశాపత్రం అందుకున్నారు. ఈ సందర్భంగా ధర్మవరం డివిజన్ లోని పోలీస్ సిబ్బంది కానిస్టేబుల్ రాజప్ప సేవలను అభినందించారు. వృత్తి ధర్మం పాటిస్తూ తోటి ఉద్యోగులతో సఖ్యతగా ఉంటూ అధికారుల మన్ననలు పొందుతూ అందరి చేత అభిమానించపడుతున్న రాజప్ప వృత్తిలో భాగంగా సమాజానికి ఉత్తమ సేవలందించి మరింత ఉన్నత స్థాయికి ఎదిగి ప్రశంసలు పొందాలని తోటి పోలీసు సిబ్బంది పట్టణ కోరుకున్నారు.

## పిల్లల రక్షణ కోసం చట్టాలు" పుస్తకావిష్కణ

బళ్లారి, జూలై 26 (ప్రభాతవార్త):



పిల్లల రక్షణ చట్టాలపై పుస్తకం విడుదల చేస్తున్న న్యాయమూర్తి కేజీ శాంతి

పిల్లల రక్షణ కోసం చట్టాలను రూపొందించడమే కాకుండా, వారి అభివృద్ధికి మంచి వాతావరణాన్ని కూడా కల్పించాలని ప్రిన్సిపల్ జిల్లా మరియు సెషన్స్ న్యాయమూర్తి మరియు జిల్లా లీగల్ సర్వీసెస్ అథారిటీ చైర్మన్ కె.జి. శాంతి అన్నారు.జిల్లా లీగల్ సర్వీసెస్ అథారిటీ, రీడ్స్ ఇన్స్టిట్యూట్, స్కూల్ ఎడ్యుకేషన్ అండ్ లిటరసీ డిపార్ట్‌మెంట్ మరియు ఫారెస్ట్ డిపార్ట్‌మెంట్, బళ్లారి శనివారం నగరంలోని జిల్లా కోర్టులోని వీసీ హాల్‌లో నిర్వహించిన "చైల్డ్ ప్రొటెక్షన్ కోసం చట్టాలు" పుస్తకాన్ని విడుదల చేసి, ఆపై వేడుకను ప్రారంభించిన తర్వాత ఆమె మాట్లాడారు.పిల్లలు దేవుడితో సమానం. వారి ఇళ్ళు మరియు పాఠశాలల చుట్టూ వారి ఎదుగుదలకు అనుకూలమైన నాణ్యమైన వాతావరణాన్ని కల్పించాల్సిన అవసరం ఉందని ఆమె అన్నారు. దేశంలో బాల కార్మికులు, భిక్షాటన, మానవ అక్రమ రవాణా, బాల్య వివాహాలు, పోక్సో వంటి పరిణామాలు కనిపిస్తున్నాయన్నది విచారకరమైన వాస్తవం, దీనికి ప్రధాన కారణాలు పేదరికం మరియు విద్య లేకపోవడం. ఆయన అన్నారు. బాలల రక్షణలో ఎన్జీఓల పాత్ర కూడా చాలా ముఖ్యమైనది. ఈ పుస్తకాన్ని జిల్లా లీగల్ సర్వీసెస్ అథారిటీ మరియు రీడ్స్ ఇన్స్టిట్యూట్ మరియు వివిధ విభాగాల సహకారంతో రూపొందించారు మరియు పాఠశాలలు మరియు గ్రంథాలయాలలో ఉంచనున్నారు. ప్రధానంగా, ఉదయం ప్రార్థనల తర్వాత పాఠశాలల్లో బాల్య వివాహం మరియు పోక్సో చట్టాల గురించి సమాచారం ఇవ్వాలి. బాల్య వివాహం జరగదని ప్రతిజ్ఞ చేయమని పిల్లలకు చెప్పాలని ఆయన అన్నారు. "మగువిగోందు మరశాలేగోందు వాన్ అభియాన్" కార్యక్రమం కింద, అన్ని పాఠశాలల్లో చెట్ల పెంపకం కార్యక్రమాన్ని నిర్వహించాలని, చెట్లు పెంచే బాధ్యతను పిల్లలకు అప్పగించాలని పిలుపునిచ్చారు. పిల్లలకు చట్టాలు ఎంత ముఖ్యమో పర్యావరణంలో చెట్లు పెంచడం అంతే ముఖ్యమని అభిప్రాయం వ్యక్తం చేశారు. కార్గిల్ విజయ దినోత్సవం సందర్భంగా అమరులైన జవాన్లకు న్యాయమూర్తి నివాళులర్పించారు. కార్యక్రమంలో పాల్గొన్న జిల్లా కలెక్టర్ ప్రశాంత్ కుమార్ మిశ్రా మాట్లాడుతూ కళ్యాణ కర్ణాటక ప్రాంతంలోని పిల్లల విద్యాభివృద్ధికి మరింత ప్రాధాన్యం ఇవ్వడం అవసరమని పిల్లల రక్షణ కోసం ప్రతి ఒక్కరూ పిల్లల రక్షణ చట్టాలు తెలుసుకోవాలని ఇతరులకు వాటి గురించి తెలియ చెప్పాలని అన్నారు. బాల్యవివాహాల నియంత్రణకు జిల్లా యంత్రాంగం కట్టుబడి ఉన్నదని తెలిపిన ఆయన జిల్లా లీగల్ సెల్ అథారిటీతో కలిసి సంబంధిత శాఖలతో సంయుక్తంగా బాల్యవివాహాలు అరికట్టేందుకు కార్యాచరణను రూపొందిస్తామని చెప్పారు. వివిధ పాఠశాలలకు చెందిన విద్యార్థులు, ఉపాధ్యాయులు, రీడ్ సంస్థ ఎగ్జిక్యూటివ్ డైరెక్టర్ తిప్పేశప్ప తదితర సిబ్బంది పాల్గొన్నారు.

